


# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

## శ్రీవారి పాదసన్నిధిలో సీఎం కుటుంబం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి కుటుంబం శనివారం కలియుగదైవం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంది. మనుమడు దేవాన్ష్ జన్మదినం సందర్భంగా సామాన్య భక్తులతో కలిసి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా స్వామి దర్శనం చేసుకున్న నారా కుటుంబం.. వెంగమాంబ కాంప్లెక్స్‌లో అన్న ప్రసాద వితరణ జరిపింది. సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేష్, మనుమడు దేవాన్ష్ స్వయంగా భక్తులకు స్వామి పవిత్ర అన్న ప్రసాదాన్ని వడ్డించి తరించారు. భద్రతను సైతం పక్కనపెట్టి భక్తులను నేరుగా కలుసుకున్న ముఖ్యమంత్రి.. తిరుమలలో సౌకర్యాలపై భక్తులనుంచి వివరాలు తెలుసుకున్నారు. లడ్డూ నాణ్యత మెరుగైందన్న భక్తుల సమాధానంతో సంతృప్తి వ్యక్తం చేశారు. దేవాన్ష్ జన్మదిన వేడుక పవిత్ర తిరుమల గిరులపై, ఇలవేలుపు వెంకన్న సన్నిధిలో సనాతన సంప్రదాయ పద్ధతిలో సాగడం విశేషం.



3

## సంతోషమే కదూ..!



ఏ తండ్రికైనా ఇంతకుమించిన ఆనందమేముంటుంది? ఏ పుత్రుడికైనా అంతకుమించిన కోరిక ఏముంటుంది. నారావారి ఇలవేలుపు వేంకటేశ్వరుడి సన్నిధిలో పవిత్ర మనసుతో అత్యంత భక్తిశ్రద్ధలతో పుట్టినరోజు వేడుక జరుపుకున్నాడు నారా దేవాన్ష్. ప్రపంచమే తన కుటుంబమన్నట్టు.. వివిధ ప్రాంతాలనుంచి శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులమధ్య అతి సామాన్యంగా కుటుంబ సభ్యులతో పుట్టినరోజు జరుపుకున్న దేవాన్ష్.. స్వామి ప్రసాదాన్ని స్వయంగా వడ్డించి పుష్కర జన్మదినానికి సార్ధకత చేకూర్చుకున్నాడు. అత్యంత ప్రీతిపాత్రమైన స్వామి ప్రసాదాన్ని స్వీకరించేందుకు భక్తుల సరసన ప్రసన్నవదనంతో పంక్తిలో కూర్చున్నపుడు.. 'సంతోషమే కదూ' అంటూ తండ్రి నారా లోకేష్ లాలనగా అడుగుతున్నట్టుంది కదూ! మనోభావనలకు అందని అనిర్వచనీయ వాత్సల్యం, కరుణ, ప్రేమ, ఆర్ద్రతలు కళ్లలో నింపుకున్న ఈ తండ్రీ కొడుకులు వెయ్యేళ్ల ఆయుష్షు పోసుకుని వర్ధిల్లాలని –కలియుగ దైవం వెంకన్న ఆశీర్వదించి ఉంటాడు.



# పవిత్రత పరిరక్షణే.. శ్రీవారికి నిజమైన సేవ

2



### భక్తుల నమ్మకాన్ని కాపాడాలి... నాణ్యమైన ప్రసాదం అందించాలి

4



- భక్తుల మనోభావాలు గుర్తెరిగి వ్యవహరించాలి
- ఏఐ సాయంతో తక్కువ సమయంలో ఎక్కువ దర్శనాలు కల్పించండి
- లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడొద్దు
- పేదల సేవ... భగవంతుని సేవ.... ప్రాణదానాన్ని విస్తరించండి
- టీటీడీ ద్వారా 5 వేల దేవాలయాల నిర్మాణం జరగాలి
- టీటీడీ ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు



8

### పశుపోషకులు, రైతులకు శుభవార్త

- అభివృద్ధి ఛార్జీలనుంచి మినహాయింపు
- భవన అనుమతుల రుసుంలో సడలింపు
- సీఎం హామీ అమలు చేస్తూ నిర్ణయం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

# పారిశ్రామిక విప్లవం 2.0

- ఏపీ పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు
- నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా పరిశ్రమ
- కేంద్రమంత్రులతో కలిసి 23న సీఎం చంద్రబాబు భూమిపూజ
- రూ.1,35,964 కోట్ల పెట్టుబడితో పరిశ్రమకు శ్రీకారం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉద్యోగావకాశాలు
- ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం




4

### అది కుటుంబ సమస్య కాదు... మహిళల ఆస్తిత్వంపై జగన్‌రెడ్డి దాడి!

**హక్కుల పరిరక్షణకు మహిళా లోకం ఉద్యమించాల్సిన సమయం**

సమాజంలో స్త్రీ, పురుషులు సమానమేనన్న భావనతో తెలుగింటి ఆడపడుచుల కోసం అన్న ఎన్టీఆర్ ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళల స్వావలంబన, సాధికారిత, ఆర్థిక స్వాతంత్ర్యం కోసం దేశంలోనే తొలిసారిగా ఆ మహనీయుడు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయమిది. భవిష్యత్తులో జగన్‌రెడ్డి లాంటి ధన పిశాచి పుడతాడని యుగపురుషుడు ఎన్టీఆర్ ఆనాడే ఊహించాడు. అందుకే ఆస్తిలో సమాన హక్కు అనే వజ్రాయుధాన్ని మహిళా లోకానికి ఇచ్చాడు. సరిగ్గా నాలుగు దశాబ్దాల తర్వాత ఆయన ఊహించిందే జరిగిం. ఆస్తి కోసం తల్లీ,చెల్లిని రోడ్డుకీడ్చి అంతా నా ఇష్టమంటూ ఓ అడ్డగోలు వ్యక్తి చట్టం, న్యాయాలను తుంగలో తొక్కి ఇష్టా రాజ్యంగా వ్యవహ రిస్తున్నాడు. మహిళల హక్కులని కాలరాస్తూ తోబుట్టువుకి జగన్ చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా యావత్ మహిళాలోకం ఏకతాటిపైకి రావాల్సిన సమయమి. తోటి ఆడబిడ్డ షర్మిలకు అండగా నిలచి... తమ అస్తిత్వాన్ని, ఆస్తి హక్కును కాపాడుకోవాలి. మహిళాశక్తి సత్తా ఏమిటో జగన్ రెడ్డికి రుచి చూపించాలి. అన్న ఎన్టీఆర్ తమకిచ్చిన హక్కును కాపాడుకోవాల్సిన తరుణమిది. ఓ చెల్లీ మేలుకో... ఓ అక్కా రగిలిపో...!

7

# పవిత్రత పరిరక్షణే శ్రీవారికి నిజమైన సేవ



- భక్తుల మనోభావాలు గుర్తెరిగి వ్యవహరించాలి
- ఏఐ సాయంతో తక్కువ సమయంలో ఎక్కువ దర్శనాలు కల్పించండి
- లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడొద్దు
- పేదల సేవ... భగవంతుని సేవ... ప్రాణదానాన్ని విస్తరించండి
- టీటీడీ ద్వారా 5 వేల దేవాలయాల నిర్మాణం జరగాలి
- టీటీడీ ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు

తిరుమల (చైతన్య రథం): కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సేవలందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం తిరుమల వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. భక్తుల విశ్వాసాన్ని చూరగొనేలా, సాంకేతికతను జోడించి అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక టీటీడీ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలకు చెందిన వివిధ కార్యక్రమాలపై సీఎం ప్రత్యేకంగా సమీక్షించారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఇక టీటీడీ చేపట్టే ధర్మ ప్రచారంలో భాగంగా పెద్దఎత్తున ఆలయాల నిర్మాణలపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు.

### ఆధునిక ల్యాబ్ ఏర్పాటుతో కల్తీకి చెక్

ప్రసాదాల తయారీలో వాడే నెయ్యి, ఇతర ముడిపదార్థాల నాణ్యతను పరీక్షించేందుకు ఏర్పాటు చేసిన అత్యాధునిక ల్యాబ్‌ను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, కల్తీకి ఏమాత్రం ఆస్కారం ఉండకూడదని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. తాను స్వయంగా భక్తులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారని, ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాలని అధికారులను ఆదేశించారు. ఇక క్యూలైన్లలో సామాన్య భక్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. టెక్నాలజీ సాయంతో రద్దీని క్రమబద్ధీకరించి, వేచి ఉండే సమయాన్ని తగ్గించి, సామాన్య భక్తుడికి సులభంగా స్వామి దర్శనం కల్పించాలన్నారు. టీటీడీ అనుబంధ వైద్య సంస్థలైన స్విమ్స్, బర్డ్, ఎస్పీసీహెచ్‌సీలలో అందుతున్న వైద్య సేవలపై సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. స్విమ్స్, బర్డ్, ఎస్పీసీహెచ్‌సీలలో చికిత్స పొందే అరుదైన కేసుల కోసం టీటీడీ బడ్జెట్‌లో నెలకు మరో రూ. కోటి నిధులను ప్రాణదానం ట్రస్ట్ ద్వారా సమకూర్చుతున్నామని టీటీడీ ఉన్నతాధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.

### భక్తులకు అన్నప్రసాద విస్తరణ

టీటీడీ సహా దాని పరిధిలోని 57 దేవాలయాల్లో అన్న ప్రసాదం జరుగుతోందని, మరో 4 దేవాలయాల్లో త్వరలోనే అన్నదానాన్ని ప్రారంభించోతున్నామని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఎన్టీఆర్ హయాంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభమైందని.. దీన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. టీటీడీ దేవాలయాల్లోనే కాకుండా.. రాష్ట్రంలోని వివిధ ప్రముఖ దేవస్థానాల్లోనూ అన్న ప్రసాద వితరణ జరిగేలా చూస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 17.12 లక్షలమంది సేవకులు తమ సేవలను అందించారని, సాధారణ రోజుల్లో 3000మంది, రద్దీ రోజుల్లో 4000 మంది వరకు సేవకులు భక్తులకు సేవలందిస్తున్నారని అధికారులు చెప్పారు. వీరు అన్నదానం, క్యూలైన్ల నిర్వహణలో భాగస్వాములవుతున్నారని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. వారి సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అలాగే ధర్మ ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.750 కోట్లతో 5,000 నూతన ఆలయాల నిర్మాణం చేపడుతున్న ప్రణాళికలపై సీఎం చంద్రబాబు జరిపిన సమీక్షలో అధికారులకు కొన్ని సూచనలు చేశారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలోనూ తిరుమల శ్రీవారి ఆలయం తరహాలో ఉండేలా నిర్మాణ ప్రతిపాదనలపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షలో మంత్రి అనగాని సత్యప్రసాద్, పలువురు ప్రజా ప్రతినిధులు, టీటీడీ ఉన్నతాధికారులు, తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొన్నారు.

## భక్తులకు నాణ్యమైన సేవల్లో
# టీటీడీ కృషి ప్రశంసనీయం

- కోట్లాది భక్తులలో ఒకడిగా నా ధన్యవాదాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



తిరుమల (చైతన్య రథం): తిరుమల పవిత్రతను కాపాడుతూ శ్రీవారి భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందిచేందుకు టీటీడీ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "తిరుమలకు వచ్చే కోట్లాది భక్తుల నమ్మకం, విశ్వాసాలను మరింత పెంచేలా... టీటీడీ మరో చారిత్రాత్మక అడుగు వేసింది. స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ, ఎఫ్ఎస్ఎస్ఎఐ సంయుక్తంగా టీటీడీ సహకారంతో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వాటర్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను ప్రారంభించాను. అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఈ ల్యాబ్ ద్వారా ప్రసాదాల తయారీలో వాడే ముడి పదార్థాల నాణ్యతను సూక్ష్మస్థాయిలో పరీక్షించవచ్చు. ఇందులోని ఈ-టంగ్, ఈ-నోస్ వంటి అత్యాధునిక సౌకర్యాల ద్వారా ఆహార పదార్థాల రుచి, వాసనను డిజిటల్ పద్ధతిలో ఖచ్చితంగా విశ్లేషించవచ్చు.

అలాగే భక్తులకు త్వరితగతిన శ్రీవారి దర్శన భాగ్యం కలిగించేందుకు, రద్దీ నియంత్రణ కోసం తీసుకువచ్చిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించాను. భక్తులకు మరింత వేగంగా, సౌకర్యవంతంగా శ్రీవారి దర్శనం జరిగేలా ఈ కమాండ్ కంట్రోల్ పనిచేస్తుంది. ఏఐ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ద్వారా జనసాంద్రత, దర్శనం కోసం వేచివుండే సమయం, వాహనాల రాకపోకలు, వసతి, వైద్య అత్యవసరాల వంటివన్నీ ఒకే ప్లాట్‌ఫాం ద్వారా ఖచ్చిత సమయంలో పర్యవేక్షించి మెరుగైన సేవలు అందించేందుకు సహాయపడుతుంది. ఏఐ ఆధారిత విశ్లేషణ ద్వారా రద్దీ పరిస్థితులను ముందే అంచనా వేసి క్యూ మేనేజ్‌మెంట్ సమర్థంగా నిర్వహించేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. పవిత్రత, ఆధ్యాత్మికత, సౌకర్యం, ప్రశాంతత వంటి అంశాల్లో టెక్నాలజీ వాడకం ద్వారా కోట్లాది శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడేలా టీటీడీ చేస్తున్న కృషికి శ్రీవారి భక్తుడిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి
# మృతిపట్ల సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### హనుమంతరాయ చౌదరి మరణం టీడీపీకి లోటని వ్యాఖ్య




తిరుపతి (చైతన్యరథం): అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీనియర్ నేత అయిన హనుమంతరాయచౌదరి మరణం జిల్లాలో పార్టీకి లోటని వ్యాఖ్యానించారు. ఆయన మృతి కళ్యాణదుర్గం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. వార్డు సభ్యుడిగా ప్రజాసేవను ప్రారంభించి, సర్పంచ్‌గా, మార్క్ ఫెడ్ చైర్మన్‌గా, పదేళ్లపాటు అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పని చేశారని సీఎం గుర్తు చేసుకున్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధిబాటలో నడిపారని కొనియాడారు.పార్టీ బలోపేతానికి హనుమంతరాయ చౌదరి ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### ఐటీడీపీ యువనేత మృతిపై చంద్రబాబు విచారం

చిత్తూరు జిల్లా ఐటీడీపీ అధికార ప్రతినిధి బి రవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలానికి చెందిన రవి రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్టు తెలిపారు. రవి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రవి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించిన ముఖ్యమంత్రి... కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

# శ్రీవారి పాదసన్నిధిలో చంద్రబాబు కుటుంబం




- అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళం
- ఏటా దేవాన్ష్ పుట్టినరోజున అన్నప్రసాదానికి విరాళం
- సామాన్య భక్తునిలా వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌నుంచే దర్శనం
- వెంగమాంబ కాంప్లెక్సులో భక్తులకు అన్న ప్రసాద వితరణ
- భద్రతను పక్కనపెట్టి భక్తులవద్దకు నేరుగా వెళ్లిన సీఎం
- తిరుమలలో సౌకర్యాలపై భక్తులను ఆరా తీసిన వైనం
- లడ్డూలో నాణ్యత మెరుగైందని సీఎంకు చెప్పిన భక్తులు



తిరుమల (చైతన్య రథం): కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తన మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల విచ్చేసిన సీఎం కుటుంబం, భక్తిశ్రద్ధలతో శ్రీవారిని కొలిచారు. ముఖ్యమంత్రివెంట ఆయన సతీమణి భువనేశ్వరి, తనయుడు, మంత్రి నారా లోకేష్, మనవడు దేవాన్ష్ ఉన్నారు. దర్శనం అనంతరం టీటీడీ వేద పండితులు సీఎం కుటుంబానికి వేదాశీర్వచనమిచ్చారు. టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం కుటుంబం ఒకరోజు అన్నదానానికి అయ్యే ఖర్చు రూ.44 లక్షలను అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందజేశారు. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది విరాళమిచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం పాటిస్తోంది. దీంట్లో భాగంగా ఇప్పటివరకు 12సార్లు విరాళమిచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో మహా ద్వార ప్రవేశం ద్వారా నేరుగా ఆలయంలోకి వెళ్లే వెసులుబాటు ఉన్నప్పటికీ సామాన్య భక్తుని మాదిరిగానే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకున్నారు. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే శ్రీవారి దర్శనం చేసుకుంటున్న సీఎం... ఇప్పటికీ అదే ఆనవాయితీని పాటిస్తున్నారు. ఎప్పటిలా సామాన్య భక్తుని మాదిరిగానే శ్రీవారిపట్ల తనకున్న భక్తిని చాటుకున్నారు.

### అన్న ప్రసాదం అందిస్తూ... సౌకర్యాలపై ఆరా

శ్రీవారి దర్శనం అనంతరం ఆలయంనుంచి కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్‌కు వెళ్లిన సీఎం కుటుంబం, అక్కడ భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల మాడ వీధుల్లో ముఖ్యమంత్రి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో భక్తులు ఆయన్ను చూసి ఉత్సాహంగా పలకరించారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పక్కనపెట్టి మరీ భక్తుల వద్దకు వెళ్లిన సీఎం, వారితో కరచాలనం చేస్తూ ఫోటోలు దిగారు. ఓ భక్తురాలు తన వద్దనున్న కరుంగళి మాలను సీఎంకు బహుకరించారు. దానిని ముఖ్యమంత్రి అప్యాయంగా స్వీకరించారు. లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. లడ్డూ ప్రసాదం చాలా బాగుందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని భక్తులు కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఇప్పటికే ఏర్పాటు చేశామని, త్వరలోనే ఏఐ టెక్నాలజీ ద్వారా శ్రీవారి దర్శనం మరింత సులభతరం, త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.







## రంజాన్‌వేళ ఇచ్చిన హామీ
# నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

- గతేడాది పేద ముస్లిం మైనార్టీ సోదరుడి నివాసంలో మంత్రి ఇఫ్తార్ విందు
- కుటుంబ బాధ్యత తీసుకుని ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చిన లోకేష్
- ఏడాది తిరగకముందే హామీని నెరవేర్చిన మంత్రి

అమరావతి (చైతన్య రథం): గతేడాది పవిత్ర రంజాన్ సందర్భంగా పేద ముస్లిం మైనార్టీ సోదరుడికి ఇచ్చిన హామీని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ నెరవేర్చారు. రంజాన్‌వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలో ఉండే షేక్ షహెన్నా ఇంటిని మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. అతడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేష్ ఇఫ్తార్ విందు స్వీకరించారు.

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్నా నివసిస్తున్న ఇంటిని మంత్రి పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ పూర్వీకులు నిర్మించిన రేకుల ఇంటిస్థానంలో నూతన ఇల్లు నిర్మించి తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు మంత్రి లోకేష్‌ను



కోరారు. షహెన్నా కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన గృహం నిర్మించి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఏడాది తిరగకముందే నూతన ఇంటిని నిర్మించి పవిత్ర రంజాన్ మాసంలో ఇచ్చిన హామీని మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు.

## భక్తుల నమ్మకాన్ని కాపాడాలి...

# నాణ్యమైన ప్రసాదం అందించాలి

- దేశానికే ఆదర్శంగా నిలిచేలా తిరుమలలో ఫుడ్ సేఫ్టీ చర్యలు
- తిరుమలలో రూ.25కోట్లతో హైటెక్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్
- ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఈ-టంగ్, ఈ-నోస్‌వంటి టెక్నాలజీతో రుచి, వాసన పరీక్షలు




తిరుమల (చైతన్య రథం): భక్తుల నమ్మకానికి చిన్నపాటి విఘాతం కూడా కలిగించకూడదని.. వారి నమ్మకాన్ని కాపాడేలా నిరంతరం కృషి చేస్తూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని, తాగునీటిని అందించేందుకు టెక్నాలజీని వినియోగిస్తూ చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం సూచించారు. కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే కోట్లాది భక్తుల నమ్మకం, విశ్వాసాలను మరింత పెంచేలా... ఆరోగ్య భద్రతే ధ్యేయంగా టీటీడీ మరో చారిత్రక ముందడుగు వేసింది. స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ సంయుక్తంగా టీటీడీ సహకారంతో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వాటర్ -ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించారు. దేశంలోనే ఒక ఆలయం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్ ఇదే కావడం విశేషమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ల్యాబ్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి ల్యాబ్‌లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్ పనితీరు, సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీలో వాడే ముడి పదార్థాల నాణ్యతను ఏస్థాయిలో విశ్లేషించవచ్చని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కెమికల్, మైక్రోబయాలజీ విభాగాలుగా దీనిని నిర్మించామని, ఇందులో ఈ-టంగ్, ఈ-నోస్‌వంటి అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇవి ఆహార పదార్థాల రుచి, వాసనను డిజిటల్ పద్ధతిలో ఖచ్చితంగా విశ్లేషించగలవని అధికారులు సీఎంకు వివరించారు. 1981లో నీటి పరీక్షల కోసం చిన్నదిగా ప్రారంభమైన ఈ విభాగం, ఇప్పుడు నెలకు 1,000 నుండి 1,500 శాంపిళ్లను విశ్లేషించే స్థాయికి చేరడంపట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

### కల్తీ నివారణే లక్ష్యం: సీఎం ఆదేశాలు

శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి, ఇతర పదార్థాల కల్తీ నివారణకు తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కల్తీ జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. 2024 నవంబరులో ఎన్‌డీడీబీ సంస్థ విరాళంగా అందించిన ఆధునిక జీసీ/హెచ్‌పీఎల్‌సీ యంత్రాల ద్వారా నెయ్యి స్వచ్ఛతను అత్యంత శాస్త్రీయంగా ఇక్కడే నిర్ధారించవచ్చని అధికారులు వెల్లడించారు. 2025 జూలైనుంచి నెయ్యి నాణ్యతపై విస్తృతస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, దీనివల్ల కల్తీకి ఏమాత్రం అవకాశం ఉండదని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ముడి పదార్థాల్లో ఉండగలిగే పురుగుమందుల అవశేషాలు, యాంటీ బయోటిక్స్, లెడ్, ఆర్సినిక్‌వంటి హెవీ మెటల్స్ కనుగొనే సామర్థ్యం ఉన్న పరికరాలను కూడా ల్యాబులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.

### తిరుమలలో ల్యాబ్ దేశానికే ఆదర్శం

బ్యాక్టీరియా గుర్తింపు కోసం ప్రత్యేకంగా క్లీన్ రూమ్, ఎయిర్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌వంటి భద్రతా ప్రమాణాలను చూసి ముఖ్యమంత్రి అభినందించారు. శ్రీవారి ప్రసాదాలపట్ల భక్తులకు ఉన్న అపారమైన నమ్మకాన్ని కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా అధికారులు పని చేయాలని స్పష్టం చేశారు. కేవలం ల్యాబ్ పరీక్షలకే పరిమితం కాకుండా, అన్నప్రసాద కేంద్రాల్లోని వంటశాలల శుభ్రతపై నిరంతర తనిఖీలు నిర్వహించి పరిశుభ్రతను నిర్ధారించాలని ఆదేశించారు. టీటీడీ తీసుకున్న ఈ చర్యలు శ్రీవారి ప్రసాదాలపట్ల మరింత నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. భక్తుల ఆరోగ్య రక్షణకు మాత్రమే కాకుండా, తిరుమలలో చేపట్టిన ఫుడ్ సేఫ్టీ చర్యలు దేశానికే ఒక ఆదర్శంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి కొనియాడారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, టీటీడీ పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ఫుడ్ - సేఫ్టీ ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఏపీ పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు

- ఫలితాలిస్తోన్న కూటమి ప్రభుత్వ ప్రయత్నాలు
- నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా పరిశ్రమ
- కేంద్రమంత్రులతో కలిసి 23న సీఎం చంద్రబాబు భూమిపూజ
- రూ.1,35,964 కోట్ల పెట్టుబడితో పరిశ్రమకు శ్రీకారం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉద్యోగావకాశాలు
- ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం

అమరావతి(చైతన్యరథం):ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిలో మరోచారిత్రక అడుగుపడనుంది. ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా(ఏఎంఎన్ఎస్ ఇండియా) సంస్థ 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పడానికి సిద్ధమైంది. దీనికి ఈనెల 23న అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో కేంద్రమంత్రులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భూమిపూజ చేయనున్నారు. రూ.1,35,964కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటుకానున్న ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా,పరోక్షంగా సుమారు లక్షమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. 5,465ఎకరాల్లో మొత్తం రెండు దశల్లో ఈ ప్రాజెక్టు సాకారంకానుంది. మొదటి దశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు ఉత్పత్తి చేయనుంది.

### క్యాప్టివ్ పోర్టుతో మరో 6 వేల ఉద్యోగాలు

స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా 50 మిలియన్ మెట్రిక్ టన్నులసామర్థ్యంతో అదనంగా 316ఎకరాల్లో క్యాప్టివ్ పోర్టును కూడా ఏఎంఎన్ఎస్ ఇండియా ఏర్పాటు చేయనుంది.దీని కోసం ప్రత్యేకంగా రూ.11,198కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో మరో ఆరువేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్ ఏర్పాటుతో విశాఖఎకనమిక్ రీజియన్ పరిశ్రమల హబ్‌గా రూపుదిద్దుకోనుంది. గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా దేశంలో భారీగా పెరిగిన ఉక్కు మార్కెట్‌లో కీలక పాత్ర పోషించే అవకాశం ఏఎంఎన్ఎస్ ఇండియాకు లభించనుంది.

### అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వ సహకారం

ఈ ప్రాజెక్టు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోంది. స్టీల్ ప్లాంట్‌ను ఎన్‌హెచ్-16తో కలిపేలా 4 లేన్ రహదారి విస్తరణ పనులు చేపట్టింది. కనెక్టివిటీ పెంచడంతోపాటు పరిశ్రమకు అవసరమయ్యే నీరు, విద్యుత్‌వంటి మౌలిక వసతులు శరవేగంగా కల్పిస్తోంది.



### ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

సోమవారంనాటి శంకుస్థాపన కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరవుతారు. అలాగే కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డి కుమార స్వామి, కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్‌ప్రత్యేక అతిధులుగా పాల్గొంటారు.

ఇంకా ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు అనిత, టిజి భరత్, ఎంపీ సిఎం.రమేష్ విశిష్ట అతిథులుగా హాజరవుతా రు.ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీమిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ భూమి పూజలో పాల్గొంటారు. సోమవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతినుంచి నేరుగా నక్కపల్లి మండలం రాజయ్యపేటకు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు.మధ్యాహ్నం 3.40 గంటలకు ఎక్స్‌పీరియన్స్ జోన్ సందర్శించి, ఏఎంఎన్ఎస్ ఇండి యా స్టీల్‌ప్లాంట్ మోడల్‌ను పరిశీలిస్తారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకం ఆవిష్కరిస్తారు. అలాగే అవగాహన ఒప్పందాల కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అమరావతికి తిరుగు ప్రయాణమవుతారు.

## ప్రజా నాయకుడు..

# శ్రీవారి సేవకుడు

- సీఎం హోదాలో చంద్రబాబుకు తిరుమలలో మహాద్వార దర్శనానికి అవకాశం
- అయినా క్యూ కాంప్లెక్స్‌నుంచే సామాన్యుడిలా వెళ్లి దర్శనం చేసుకున్న వైనం
- తొలిసారి సీఎం అయినప్పటినుంచీ ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న చంద్రబాబు





అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు కుటుంబానికి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఇలవేల్పు. వేంకటేశ్వర స్వామి పాదాల చెంత పుట్టానని... తనకు పునర్జన్మ లభించింది కూడా వేంకటేశ్వరస్వామి కటాక్షం వల్లేనని చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రి చెబుతూనే ఉంటారు. అలాంటి వేంకటేశ్వర స్వామిపట్ల అత్యంత భక్తి శ్రద్ధలతో తాను.. తన కుటుంబం ఉంటుందని సందర్భం వచ్చిన ప్రతిసారీ ముఖ్యమంత్రి భక్తిభావంతో చెబుతారు. మాటలు చెప్పడమే కాదు.. దాన్ని తూచా తప్పకుండా సీఎం చంద్రబాబు ఆచరణలో పెడుతున్నారు. సీఎం హోదాలో ఉన్నవారికి తిరుమలలో మహాద్వార దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది. సీఎంకు ప్రొటోకాల్ ఉంటుంది కాబట్టి... తిరుమలలో మహా ద్వార దర్శనం చేసుకోవచ్చు. కానీ దేవునిముందు అందరూ సమానమేననే సూత్రాన్ని సీఎం చంద్రబాబు పాటిస్తారు. అందుకే చంద్రబాబు తిరుమల కొండకు ఎప్పుడొచ్చినా... క్యూ కాంప్లెక్స్ ద్వారానే శ్రీవారి దర్శనం చేసుకుంటారు. చంద్రబాబు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ ఇదే విధానాన్ని పాటిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తప్పించి... మిగిలిన సందర్భాల్లో క్యూ కాంప్లెక్స్ ద్వారానే కుటుంబంతో సహా వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు.

### సామాన్య భక్తుల ఇబ్బందులు తెలుసుకునేందుకు..

క్యూ కాంప్లెక్స్ మార్గంలో సాధారణ భక్తుల తరహాలోనే శ్రీవారి దర్శనాని వెళ్తూ టీటీడీ ఏర్పాట్లు, భక్తుల ఇబ్బందులు చంద్రబాబు స్వయంగా పరిశీలిస్తారు. క్యూ కాంప్లెక్స్‌లో ప్రసాదం పంపిణీ, తాగునీరు, పారిశుధ్యంవంటి అంశాలు ఎలా ఉన్నాయో స్వయంగా చూస్తారు. లోపాలేమైనా ఉంటే వెంటనే సరిదిద్దాలని టీటీడీకి సూచించేందుకు చంద్రబాబు ఇలా క్యూ కాంప్లెక్స్ ద్వారా దర్శనానికి వెళతారు.

### ఎన్టీఆర్ పెట్టిన ట్రస్ట్.. దేవాన్ష్ విరాళం

ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో ఏర్పాటు చేసిన అన్నదానం ట్రస్టు తిరుమల కొండకు వచ్చే భక్తులకు అన్నప్రసాదంతో ఆకలి తీరుస్తూనే ఉంది. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్సులో నిత్యం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతూనే ఉంటుంది. ఈ ట్రస్టుకు తన మనుమడు దేవాన్ష్ పుట్టినప్పటి నుంచీ ప్రతి ఏడాది విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారు. దేవాన్ష్ పేరుతో అన్నదానం కోసం 12సార్లు విరాళం అందించారు. మొత్తంగా ఇప్పటి వరకూ రూ.3.4 కోట్లు అన్నదానం కోసం విరాళంగా అందించారు.













చైతన్యరథం







## శ్రీవారి పాదసన్నిధిలో..

# అత్యంత భక్తిశ్రద్ధలతో...

సీఎం చంద్రబాబు కుటుంబం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. మనవడు దేవాంశ్ పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారి సేవలో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. ఆలయ మహాద్వారంవద్ద వారికి ఈవో, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనాలు ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు చంద్రబాబు కుటుంబం స్వయంగా వడ్డించింది. దేవాంశ్ పేరుతో ఒక్క రోజు అన్నదాన వితరణకు రూ. 44 లక్షల విరాళం అందించారు. వెంగమాంబ సత్రంనుంచి పద్మావతి వసతిగృహానికి వెళ్తూ సీఎం మధ్యలో ఆగారు. లేపాక్షి కూడలిలో భక్తులతో మాట్లాడారు. ఓ చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. భక్తుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అనంతరం తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. తితిదే ఆలయాలను అత్యంత ఆధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. ముందస్తుగా గుర్తించి వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయంనుంచి.. శ్రీవారి దర్శనం పూర్తి చేసి తిరుగు ప్రయాణం అయ్యే వరకు.. వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలన్నారు.























# అది కుటుంబ సమస్య కాదు...
# మహిళల ఆస్తిత్వంపై జగన్‌రెడ్డి దాడి!

## హక్కుల పరిరక్షణ కోసం మహిళా లోకం ఉద్యమించాల్సిన సమయం

సమాజంలో స్త్రీ, పురుషులు సమానమేనన్న భావనతో తెలుగింటి ఆడపడుచుల కోసం అన్న ఎన్టీఆర్ ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళల స్వావలంబన, సాధికారిత, ఆర్థిక స్వాతంత్ర్యం కోసం దేశంలోనే తొలిసారిగా ఆ మహనీయుడు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయమిది.


భవిష్యత్తులో జగన్‌రెడ్డి లాంటి ధన పిశాచి పుడతాడని యుగపురుషుడు ఎన్టీఆర్ ఆనాడే ఊహించాడు. అందుకే ఆస్తిలో సమాన హక్కు అనే వజ్రాయుధాన్ని మహిళా లోకానికి ఇచ్చాడు. సరిగ్గా నాలుగు దశాబ్దాల తర్వాత ఆయన ఊహించిందే జరిగింది. ఆస్తి కోసం తల్లీ,చెల్లిని రోడ్డుకీడ్చి అంతా నా ఇష్టమంటూ ఓ అడ్డగోలు వ్యక్తి చట్టం, న్యాయాలను తుంగలో తొక్కి ఇష్టా రాజ్యంగా వ్యవహ రిస్తున్నాడు. మహిళల హక్కులని కాలరాస్తూ తోబుట్టువుకి జగన్ చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా యావత్ మహిళాలోకం ఏకతాటిపైకి రావాల్సిన సమయమిది. తోటి ఆడబిడ్డ షర్మిలకు అండగా నిలచి... తమ అస్తిత్వాన్ని, ఆస్తి హక్కును కాపాడుకోవాలి. మహిళాశక్తి సత్తా ఏమిటో జగన్ రెడ్డికి రుచి చూపించాలి. అన్న ఎన్టీఆర్ తమకిచ్చిన హక్కును కాపాడుకోవాల్సిన తరుణమిది. ఓ చెల్లీ మేలుకో... ఓ అక్కా రగిలిపో...!

– (చైతన్యరథం ప్రతినిధి, అమరావతి)









Phone No:
Sold To/Issued To: Y. Vijaya
For Whom/ID Proof: Self
भारत INDIA INDIA NON JUDICIAL
MAR-20-2026
₹ 0000020/-
ZERO ZERO ZERO ZERO ZERO TWO ZERO
20/3/2026

**Clarification**:

2009లో వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే ( combined family assets). ఆస్తుల పంపకం ఎప్పుడు జరగ లేదు. అన్ని ఆస్తులను నలుగురు మనుమలుకు సమానంగా పంచాలని వైఎస్సార్ ఉద్దేశ్యం. ఇది ఆయన ఆదేశం కూడా. దగ్గర వాళ్ళందరికీ తెలిసిన వాస్తవమిది.

MOUలో షర్మిలకు రాసిన ప్రతి ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవే. అందుకే జగన్ MOU రాశాడు (నిజాని తనకు తక్కువే రాశాడు. సరస్వతి సిమెంట్ తో సహా MOUలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదే. ఇచ్చాను అని చెప్తున్న డబ్బు షర్మిల వాటాకు ఇచ్చిన డివిడెండ్ మాత్రమే). ఆస్తులు విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశాడు. ఎప్పటికైనా న్యాయం చేస్తాడని తన తల్లిగా ఆశిస్తున్నాను.

ఆస్తుల పంపకం జరగ లేదు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తుల లాంటివి వైఎస్సార్ జగన్‌కు కూడా ఇచ్చారు. అది ఆస్తి పంపకం కాదు. నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుకుకి కూడా తెలుసు. గోబెల్స్ ప్రచారం చేయదానికి మీరు ఎవరు ? మీరు ఎంత కాదన్నా దేవుడి న్యాయమే న్యాయం. అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్సార్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నాను. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నా.

దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలు మాత్రమే.

ఇట్లు, Y.S Vijayamma
వైఎస్ విజయ రాజశేఖర రెడ్డి.

ATTESTED
J. Chiranjeevi Babu
B.Com, LLB
ADVOCATE & NOTARY
#127/128/C, Sri Krishna Nagar
Near Sai Kiran Public School
Yousufguda, Hyderabad-500 045
Ph: 9848436173 7981845138
20 MAR 2026

## జగన్ రెడ్డీ... ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముందా?!

- తండ్రి పాలనలో రూ.43వేలకోట్లు కలిగిన జగన్.. తల్లి,చెల్లికి రెండు భాగాలు ఎందుకు ఇవ్వరు?
- తమ ఆస్తి హక్కు రక్షణకు మహిళా లోకం జగన్‌ను నిలదీయాల్సిన సమయమిది కాదంటారా?
- జగన్‌ను ఆవహించి ఉన్న ధన పిశాచాన్ని వదలగొట్టకపోతే ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ ఉంటుందా?
- ఉచ్చ నీచాలు మరిచిన ధన పిశాచికి రాజకీయాల్లో ఉండేందుకు అర్హత ఉన్నదా?
- సునీతకు అండగా నిలిచి మహిళల ధన, మాన, ప్రాణాల్ని, ఆస్తి హక్కులను రక్షించుకోవాల్సిన పనిలేదా?
- తల్లిని,చెల్లిని గౌరవించే భారతీయ సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై లేదా?
- చెల్లికన్నా బాబాయ్‌ని నరికి నరికి చంపించిన అవినాష్ ఎందుకు ఎక్కువ అయ్యాడు?
- రక్తపు మడుగును క్లీన్ చేయించి సాక్ష్యాధారాల్ని అవినాష్ ఎందుకు ధ్వంసం చేయించాడు?
- సాక్షాధారాలను ధ్వంసం చేయడం IPC 301 ప్రకారం హత్యానేరంతో సమానం అని ఎంపీకి తెలియాదా?
- అవినాష్‌ను రక్షించకపోతే తాడేపల్లి ప్యాలెస్ ఫోన్ల గుట్టు రట్టు చేస్తాడని భయమా?
- టీడీపీ బూచి చూపి ప్రజల్ని ఎల్లకాలం మోసం చేయడం సాధ్యమా?
- జగన్ న్యాయస్థుడైతే చెల్లెళ్లు పరాయి గడప ఎందుకు తొక్కుతారు?
- ఎవరైనా సరే బాధిత మహిళలకు అండగా నిలిచిన చరిత్ర టీడీపీది, ఇది తప్పా?
- ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సొంత కేసులు, అక్రమ ఆస్తుల కోసం తాకట్టు పెట్టిన చరిత్ర జగన్‌ది కాదా?
- తల్లికి, చెల్లికి న్యాయం చేయని వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు?
- ప్రజాస్వామ్య వాదులు ఉద్యమించాలి
- 2004 లో తన ఆస్తి రూ.1.74 కోట్లు అని జగన్ ఆదాయపు పన్ను శాఖకు చూపించారు.
- తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ.43వేల కోట్లు అక్రమార్జన చేశాడని సీబీఐ న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది.
- తన పాలనలో ఒక్క మద్యం కుంభకోణంలోనే రూ.3,500 కోట్ల అక్రమార్జన చేసినట్టు సిట్ నిర్ధారించింది.
- విషపూరిత మద్యం వల్ల 30వేల మంది మహిళల మాంగళ్యాలు మంటగలిసాయి.
- తన పాలనలో ల్యాండ్,శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్ మాఫీయా ద్వారా వేల కోట్లు అక్రమార్జన చేశాడు.
- అతి తక్కువ కాలంలో లక్షల కోట్ల ఆస్తులకు జగన్ అధిపతి ఎలా అయ్యారు? న్యాయంగా సంపాదించడం తప్పు కాదు.
- కానీ ఆర్థిక ఉగ్రవాది, టెర్రరిస్ట్ కన్నా ప్రమాదం అని న్యాయ కోవిదులు చెప్పారు. ధనార్జన తప్పు కాదు కానీ ధన పిశాచం సమాజాన్నే అల్లకల్లోలం చేస్తుంది.
- జగన్ ధన పిశాచి అయ్యాడు. తన పాలన ఘోరాలు, నేరాల మయం అయింది. ఇలాంటి వారికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉన్నదా ప్రజలు ఆలోచించాలి.
- కుల, మత ప్రాంతీయ తత్వాలు రెచ్చగొట్టి కుతంత్రపు వాదనలతో ప్రజలను మోసం చేస్తున్నాడు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- తల్లి చెప్పింది తప్పు అంట. చెల్లెళ్లు చెబుతున్నది తప్పంట. సీబీఐ ఛార్జ్ షీట్ తప్పంట. ప్రతిపక్షాలు చెప్పేవన్ని కూడా తప్పంట.
- తన నేరాలు,ఘోరాలకు 11సీట్లకే పరిమితం చేసిన ప్రజలది కూడా తప్పంట.జగన్, అవినాష్ చెప్పేదే నిజం అని ప్రజలు నమ్మాలంట.
- ప్రజల విజ్ఞత పట్ల జగన్‌కు ఎంత చులకన భావన ఉందో ఈ ధోరణి రుజువు చేస్తోంది.
- ఊరంత ఒకదారిఅయితే ఉలిపికట్టుది మరోక దారి అన్నఛందంగా జగన్ సైకోముతా తీరు లేదా?
- హత్యారాజకీయాలకు వ్యతిరేకంగా, శాంతియుత పులివెందుల కోసం,ఒంటరిగా ధైర్యంగా న్యాయ పోరాటంచేస్తున్న డాక్టర్ సునీతకు మహిళా లోకం, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు అండగా నిలవాలి.
- నేరస్థుల్ని చట్టం ముందు నిలబెట్టాలి. రాష్ట్రంలో ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తులను కాపాడుకోవాలి.

## పశుపోషకులు, రైతులకు శుభవార్త

- అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపు
- భవన అనుమతుల రుసుంలో సడలింపు
- సీఎం హామీ అమలు చేస్తూ నిర్ణయం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పశుసంవర్థక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్న రైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చే నిర్ణయం తీసుకున్నామని వ్యవసాయ, పశుసంవర్థక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో ప్రకారం రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు (ఖుడీం), పట్టణ అభివృద్ధి సంస్థలు పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్థక ఫారాలకు బెటర్‌మెంట్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీల నుంచి పూర్తిగా మినహాయింపు మంజూరు చేయబడిందని తెలిపారు. అదేవిధంగా ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు వెల్లడిం చారు. ఈ నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గి వారి జీవనోపాధి మెరుగుపడుతుందని, మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. గత జూన్ నెలలో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## స్టీల్ ప్లాంట్‌తో ప్రపంచపటంలో నక్కపల్లి

- ఈ ప్రాంతం అభివృద్ధే నా లక్ష్యం
- గ్రామాల ప్రజలు ఎంతో త్యాగం చేశారు
- టాయ్ పార్క్‌తో మహిళలకు ఉపాధి
- హోంమంత్రి వంగలపూడి అనిత




నక్కపల్లి/విశాఖపట్నం(చైతన్యరథం): నక్కపల్లి మండలంలో మంత్రి అనిత నివాసం వద్ద కూటమి నాయకుల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ఎన్‌డీఏ కూటమి ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నక్కపల్లి మండ లం టీడీపీ కంచుకోటగా నిలిచిందని పేర్కొన్నారు. నియోజక వర్గంలో అత్యధిక మెజారిటీ అందించే మండలంగా నక్కపల్లి ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి చరిత్రలో తన పేరు నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ కోసం నక్కపల్లి మండలం లోని అనేక గ్రామాల ప్రజలు చేసిన త్యాగాలను మంత్రి గుర్తు చేశారు. ఆ గ్రామాల ప్రజల త్యాగం మరువలేనిదని, రాష్ట్ర అభివృ ద్ధి కోసం వారు చేసిన సహకారం ప్రశంసనీయమ న్నారు. వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. టాయ్ పార్క్ ఏర్పాటు ద్వారా సుమారు 20 వేల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కలగనున్నాయని వెల్లడించారు. అలాగే ఎన్‌డీఏ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు పిలుపుని చ్చారు. అడ్డురోడ్డులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కూడా సాధించా మని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ స్థాపనతో నక్కపల్లి, పరిసర ప్రాంతాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నక్కపల్లి ప్రాంతం ప్రపంచ పటంలో గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు.

# టీడీపీలోకి 500 గిరిజన కుటుంబాలు

## స్వాగతించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



పాడేరు(చైతన్యరథం): పాచిపెంట మండలంలో గిరి శిఖర పంచాయతీలు శతాభి,గొట్టూరు,తంగలాం, బొర్రమామిడి, మూటకూడు, గరిసిగుడ్డి గిరిజన పంచా యతీ పరిధిలోని 500గిరిజన కుటుం బాలు తెలుగుదేశంపార్టీలో చేరాయి. గత ప్రభు త్వంలో అభివృద్ధి జరగలేదు..రోడ్లు, నీరు లేక ఇబ్బందులు పడ్డామని గిరిజను లు తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామని వివరించారు. కొండపైన ఉన్న గిరిజన గ్రామాలకు రోడ్డు రావడం చాలాసంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందించేందుకు కట్టుబడి ఉంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, యువత భవిష్యత్ బాగుండేలా నిర్ణయాలు తీసుకోవడమే మా లక్ష్యం. చంద్రబాబు నాయకత్వంలో గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని గిరిజనులు గట్టి నమ్మకంతో టిడిపిలో చేరుతున్నారని వివరించారు.

## పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరికలు

అమరావతి(చైతన్యరథం): ఏపీలో పలు జిల్లాలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పిడుగుపాటు హెచ్చరికలు జారీ చేసిం ది. ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తూ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. అల్లూరి, పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు,ఎన్టీఆర్,గుంటూరు, పల్నాడు, మార్కా పురం, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు.పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని చెప్పింది.విశాఖ, అనకాపల్లి, నెల్లూరు, వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు సురక్షితమైన భవనాల్లో తలదాచు కోవాలి. పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడ రాదు. ఇంట్లో ఉన్నప్పుడు ఎలక్ట్రానిక్ వస్తువులను వాడటం తగ్గించాలని సూచించింది.

# విశాఖ తీరాన అంతర్జాతీయస్థాయి ఆతిథ్యం

- హయత్ హోటల్ నిర్మాణానికి భూమిపూజ
- సీఐఐ సమ్మిట్‌లో ఎంవోయూకు కార్యరూపం
- పాల్గొన్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- రూ.250 కోట్ల పెట్టుబడితో నిర్మాణం

విశాఖపట్నం(చైతన్యరథం): ఏపీ పర్యాటక రంగాన్ని అంతర్జా తీయ పటంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో విశాఖపట్నంలోని సాగర్ నగర్–ఎండాడ సమీపంలో (సన్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక) పీవీఆర్ గ్రూప్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'హయత్' ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణానికి పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం భూమిపూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ఫలితంగా కుదిరిన ఎంవోయూలు నేడు కార్యరూపం దాల్చుతు న్నాయని హర్షం వ్యక్తం చేశారు. దాదాపు రూ.250 కోట్ల భారీ పెట్టుబడితో 3 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ హోటల్ నిర్మితమవుతోందని, రెండేళ్ల కాలపరిమితిలో ఇది అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం 'గ్లోబల్ సిటీ'గా ఎదుగుతున్న తరుణంలో, ఈ నూతన హోటల్ పర్యాటక రంగానికి వెన్నెముకగా నిలవనుందని పేర్కొన్నారు. వరుణ్ గ్రూప్, రాడిసన్ బ్లూ వంటి అగ్రశ్రేణి హోటళ్ల సరసన పీవీఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో రానున్న ఈ హయత్ హోటల్ ప్రపంచ స్థాయి విలాసవంతమైన వసతులను కల్పిస్తుందని వెల్లడించారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి కార్పొరేట్ సమావేశాలు, ప్రోత్సాహక కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించుకోవడానికి అత్యున్నత సాంకేతికతతో కూడిన కాన్ఫరెన్స్ హాళ్లు ఇక్కడ అందు బాటులోకి రానున్నాయని వివరించారు.

విశాఖకు వచ్చే జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారి అభిరుచులకు తగ్గట్టుగా లోకల్, గ్లోబల్ వంటకాలతో కూడిన ఫైన్ డైనింగ్ అనుభూతిని ఈ హోటల్ అందించనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఆతిథ్య రంగంలో భారీగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని స్పష్టం చేశారు. విశాఖకు స్టార్ హోటళ్ల రాక వల్ల నగర ముఖచిత్రం మారబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ కలెక్టర్ హరేంద్రప్రసాద్, హోటల్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, హయత్ హోటల్ చైర్మన్ ఆర్.వి.స్వామి, వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభ కిషోర్, అసోసియేషన్ ప్రతినిధులు, టూరిజం ఆర్.డీ. కళ్యా ణి, డీటీఎం జగదీష్, డీటీవో మాధవి, ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అరసవల్లి ఆలయంలో అభివృద్ధి పనులు

## రూ.4 కోట్లతో ఇంద్రపుష్కరిణి పునర్నిర్మాణం - శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్

శ్రీకాకుళం(చైతన్యరథం): అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శనివారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్లతో ఇంద్ర పుష్కరిణి పున:నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ అరసవల్లి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అరసవల్లి ఆలయంలో రూ.4 కోట్లతో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాదం స్కీమ్‌లో అరసవల్లి నిధులు తీసుకువచ్చే ప్రయ త్నం చేస్తామని తెలిపారు. రూ.4 కోట్లతో పుష్కరిణి అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో






పెట్టుకుని ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని వివరించారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్గిల్ పార్క్ అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దు కుందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత జగన్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఏపీ ఆర్థికంగా చాలా నష్ట పోయిందని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో జరిగిన పొరపాట్ల ను తమ ప్రభుత్వంలో సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు.

### తిరుమలలో ల్యాబ్‌తో
## ఆహార నాణ్యత పరీక్షలు

- గుంటూరు, వైజాగ్‌లోనూ ఏర్పాటు చేస్తాం
- వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్




తిరుమల(చైతన్యరథం): ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తిరుమలలో ప్రతిష్టాత్మక ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు ఏపీ మంత్రి సత్యకుమార్ తెలిపారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చు కుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూ రు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తా వించారు. శనివారం మంత్రి తిరుమల లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో పరిశోధన శాలను ప్రారంభించామని తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతూనే ఉంటుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాలలను ప్రారం భించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతా ల్లో 11స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునికీ కరించామని తెలిపారు. నాణ్యతలో ఎక్కడ రాజీపడబోమని పేర్కొన్నారు.

## శ్రీరామనవమి నుంచి వెస్ట్ బైపాస్‌లో రాకపోకలు

- జక్కంపూడి వద్ద ఆర్వోబీ మినహా అంతా పూర్తి
- ఏలూరు - గుంటూరు- అమరావతికి అనుసంధానం
- కృష్ణానదిపై మూడు కిలోమీటర్ల వంతెన ప్రత్యేకం
- వెదురుపావులూరు, వెంకటపాలెం వద్ద టోల్‌ప్లాజాలు
- గొల్లపూడి దగ్గర ఎన్‌హెచ్-65కు అనుసంధానం



విజయవాడ(చైతన్యరథం): వెస్ట్ బైపాస్‌పై పూర్తిస్థాయిలో రాకపోకలు సాగించడానికి వీలుగా ఎన్‌హెచ్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీరామనవమి నుంచి పూర్తిస్థాయిలో వాహనాల రాకపోకలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనున్నారు. అప్పటికీ ప్యాకేజీ-3లో చిన అవుటపల్లి దగ్గర ల్యాండింగ్ పోర్షన్‌ను, ప్యాకేజీ-4లో కాజా దగ్గర ల్యాండింగ్ పోర్షన్ పనులను పూర్తి చేయనున్నారు. ప్యాకేజీ-3లో జక్కంపూడి దగ్గర ఆర్వోబీ శ్లాబ్ మినహా మొత్తం బైపాస్ సిద్ధం కానుంది. కోర్టు కేసు కారణంగా దీనికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. సర్వీసు రోడ్లు ఉంటాయి కాబట్టి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. దీంతో విజయ వాడ నగరాన్ని పట్టి పీడిస్తున్న ట్రాఫిక్ సమస్యలు దాదాపు తొలగనున్నాయి.

### 47 కిలోమీటర్లు వెస్ట్ బైపాస్

ఆరు వరసల నిర్మాణంతో మొత్తం 47 కిలోమీటర్ల విస్తీర్ణంలో చిన అవుటపల్లి నుంచి కాజా వరకు ఇది కొనసాగుతుంది. కాజా-విజయవాడ-గుండుగొలను రోడ్డు ప్రాజెక్టులో అంతర్భాగంగా 2 ప్యాకేజీల కింద దీనిని మొదలుపెట్టారు. చిన అవుటపల్లి దగ్గర మొదలై మర్లపాలెం, గన్నవరం, బీబీ గూడెం, కొండపావులూరు, ముస్తాబాద, సూరంపల్లి, నున్న, పాతపాడు, నైనవరం, జక్కం పూడి, గొల్లపూడి వరకు ప్యాకేజీ-3, గొల్లపూడి, సూరాయపాలెం, వెంకటపాలెం, నవులూరు, మంగళగిరి, కాజా వరకు ప్యాకేజీ-4 ఉంటుంది. గ్రేటర్ విలీన ప్రతిపాదిత ప్రాంతాల మీదుగా సాగుతూ అమరావతి మీదుగా కాజా దగ్గర ఎన్‌హెచ్-16తో అనుసంధాన మవుతుంది. మర్లపాలెం, గొల్లపూడి దగ్గర రెండు భారీ ఫ్లై ఓవర్లను నిర్మించారు. ఇవికాకుండా 20వరకు ఆర్వోబీలు, వీయూపీలు ఉన్నా యి. ప్యాకేజీ-4లో భాగంగా కృష్ణానదిపై 3 కిలోమీటర్ల ఆరు వరసల వంతెన నిర్మించారు. గొల్లపూడిలో ఎన్‌హెచ్-65తో అనుసంధానం అవుతుంది. రాజధాని అమరావతిలో ఈ1 నుంచి ఈ16 రోడ్లతో పాటు ఎన్1 నుంచి ఎన్18 రోడ్లను అనుసంధానం చేస్తుంది. కాజా దగ్గర ఎన్‌హెచ్-16ను అనుసంధానించడంతో అటు ఏలూరు వైపు నుంచి, ఇటు గుంటూరు వైపు నుంచి రాజ ధానికి రాకపోకలు సాగించవచ్చు. ఈ మార్గంలో రెండు టోల్ ప్లాజాలను నిర్మించారు. ప్యాకేజీ-3లో వెదురుపావులూరు దగ్గర, ప్యాకేజీ- 4లో వెంకటపాలెం దగ్గర టోల్‌ప్లాజాలను నిర్మించారు.

## ఉమ్మడి కృష్ణా జిల్లా చెరువులకు తాగునీరు

- ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదలకు సన్నాహాలు
- 4 వేల క్యూసెక్కులు వదలాలని నిర్ణయం
- తాగునీటి అవసరాలకు అధికారుల లెక్కలు
- పులిచింతల నుంచి 2,400 క్యూసెక్కులు

విజయవాడ(చైతన్యరథం): వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చెరువులు నింపడానికి జలవనరుల శాఖ అధికారులు సమాయత్తమయ్యారు. ఇప్పటివరకు వేసవికి కేటాయించిన నీటిలెక్కలను పరిశీలించి ప్రాథ మికంగా ఓ అంచనాకు వచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని చెరువులకు ఏ మేరకు నీరు అవసరమ వుతుందో తెలియజేయాలని గ్రామీణ నీటిపారుదల శాఖకు జలవనరుల శాఖ అధికారులు లేఖ రాశారు. ఏయే చెరువుకు ఎంత మొత్తంలో నీరు కేటాయించా లన్న దానిపై మండలాల వారీగా కేటాయింపుల లెక్కలు తీసుకుంటున్నారు. జిల్లాలో చెరువులను నింప డానికి 15 రోజులు నీటిని విడుదల చేస్తారు. మొత్తం చెరువులు నిండడానికి 4 వేల క్యూసెక్కుల నీరు అవసరమవుతుందని జలవనరుల శాఖ అధికారులు



అంచనా వేశారు. ఉమ్మడికృష్ణాజిల్లాలో 285, ఏలూరు జిల్లాలో 150 చెరువులు ఉన్నాయి. ఈ మొత్తం చెరువులకు బందరు, రైవస్, ఏలూరు కాల్వల ద్వారా నీటిని విడుదల చేస్తారు. గ్రామీణ నీటిపారుదల శాఖ నుంచి ఇంకా పూర్తిస్థాయిలో వివరాలురాకపోవడంతో ఈలోపు ప్రకాశం బ్యారేజీ వద్ద నీటిని నిల్వచేయాలని జలవనరులశాఖ అధికారులు భావిస్తున్నారు. 4 వేల క్యూసెక్కుల్లో ప్రస్తుతానికి 2,400 క్యూసెక్కుల నీటిని పులిచింతల ప్రాజెక్టు నుంచి విడుదల చేస్తున్నారు. రెండు రోజులుగా ఈ నీటి విడుదల జరుగుతోంది. ఇందులో 400 క్యూసెక్కుల నీరు లీకేజీల రూపంలో వృథా అవుతుందని లెక్కించారు. నికరంగా 2 వేల క్యూసెక్కుల నీరు బ్యారేజీకి చేరుతుందని అంచనా వేశారు. ఇందు లో 800 క్యూసెక్కుల నీరు కేడబ్ల్యూ (కృష్ణా పశ్చిమ) కాల్వకు ఇవ్వనున్నారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద 3 టీఎంసీల నీటి నిల్వ ఉంది. గ్రామీణ నీటిపారుదల శాఖ నుంచి త్వరలోనే నీటి లెక్కలు అందుతాయని భావిస్తున్నారు. ఆ తర్వాత పూర్తిస్థాయిలో నీటి విడుదల ఉంటుంది.

# రూ.43 వేల కోట్లు దోచుకున్న జగన్...

## చెల్లికి, తల్లికి సమభాగం ఎందుకు ఇవ్వరు?

- ఆస్తి కోసం వారిని రోడ్డున పడేస్తారా?
- వారికి న్యాయం లేదు.. ప్రజలకు ఏం చేస్తాడు?
- ఇది మహిళల ఆస్తి హక్కు సమస్య
- బాబాయిని చంపిన నిందితుడే ఎక్కువయ్యాడా?
- సునీతకూ మహిళా లోకం అండగా నిలబడాలి
- ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ చైర్‌పర్సన్ పీతల సుజాత

మంగళగిరి(చైతన్యరథం): నాడు స్వర్గీయ ఎన్టీఆర్ ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చట్టం తెస్తే.. ఈ రోజు అది దేశ వ్యాప్తంగా మహిళల ఆత్మవిశ్వాసానికి కొండంత అండగా నిలిచిం దని మాజీ మంత్రి, ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ చైర్‌పర్సన్ పీతల సుజాత పేర్కొన్నారు. అదే మహిళా లోకాన్ని, ఆస్తి హక్కును అవమాన పరిచేలా జగన్‌రెడ్డి వ్యవహరించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏ మతంలోనైనా తండ్రి తర్వాత ఇంటి పెద్ద దిక్కుగా ఉండి తోబుట్టువులను చూసు కోవడం మన సంప్రదాయం. కానీ జగన్ మాత్రం ఆస్తి కోసం రక్తం పంచుకు పుట్టిన చెల్లిని, కన్న తల్లిని కోర్టుకు ఈడ్చిన 'నీచ చరిత్ర'ను లిఖించుకున్నారు. సొంత చెల్లి పిల్లల ఆస్తులను కూడా వదలకుండా దోచుకుంటున్న మీరు మేనమామ కాదు.. సాక్షాత్తు 'కంస మామ'గా తయారయ్యారు. జగన్ తన పేటీఎం బ్యాచ్‌తో ఇది కుటుంబ సమస్య అని ప్రచారం చేయిస్తున్నారు. ఇది కేవ లం మీ ఇంట్లోని గొడవ కాదు.. ఇది ఈ దేశంలోని మహిళలకు రాజ్యాంగం కల్పించిన ఆస్తి హక్కుపై మీరు చేస్తున్న దాడి. ఆస్తులను ప్రేమించడం, తల్లిని చెల్లిని వేధించడం మీకు ఒక 'పాలసీ'లా మారిపోయింది. సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ఈ రాష్ట్ర ప్రజలకు, మహిళలకు ఏం న్యాయం చేస్తారు? పదవిలో ఉన్నపుడు ప్రజాసేవ చేయాల్సింది పోయి.. మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఆస్తుల కోసం రోడ్డు ఎక్కిన ఘనత మీకే దక్కుతుంది. ఉదయం లేస్తే 'క్రెడిట్ చోరీ' అని మాట్లాడే మీరు..తండ్రి ఆస్తిలో చెల్లికి రావలసిన వాటాను చోరీ చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. దేవుడితో పరాచకాలు ఆడుతున్నారు..మీరు చేస్తున్న ఈ పాపాలకు ఎన్ని జన్మలెత్తినా పరిహారం లభించదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని మహిళల ఆస్తి హక్కులను గౌరవించాలని హితవుపలికారు.

### కుటుంబసభ్యులపై నీచానికి ఒడిగడతారా?

జగన్‌రెడ్డి అధికార కాంక్ష ఎంతకు తెగించిందంటే.. కన్నతల్లిని, తోబుట్టువుని కూడా చూడకుండా సోషల్ మీడియా లో మీ పేటీఎం బ్యాచ్‌తో వాళ్ల క్యారెక్టర్ అసాసినేషన్ చేయి స్తారా? రాజకీయాల కోసం ఇంత నీచానికి ఒడిగడతారా? మీరు చేయిస్తున్న ఈ కుట్రలు, కుతంత్రాలు రేపు మీ రాజకీయ జీవితానికే ప్రమాదకరమని



గుర్తుంచుకోండి. ఇవి ఏనాటికీ పరిహారం లేని పాపాలుగా మిగిలిపోతాయని విమర్శించారు. తండ్రి సంపాదనలో దాదాపు రూ.43 వేల కోట్లు కలిగిన మీరు, చట్టప్రకారం తల్లికి, చెల్లికి ఇవ్వాల్సిన సమాన వాటాను ఎందు కు ఇవ్వడం లేదు? ఆ అవినీతి సొమ్మంతా నాదే అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. మీకు పట్టిన ఈ 'డబ్బు పిచ్చి'ని వదిలించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజల మీద ఉంది. సొంత కుటుంబానికే భద్రత ఇవ్వలేని మీరు, రేపు రాష్ట్ర ప్రజల ఆస్తులకు రక్షణ ఇస్తారని ఎలా నమ్మాలి? సొంత చెల్లి కంటే..బాబాయిని చంపిన నిందితుడు అవినాష్‌రెడ్డి మీకు ఎందుకు ఎక్కువయ్యాడు? రక్తపు మడుగును క్లీన్ చేయించి, సాక్ష్యాలను ధ్వంసం చేసిన వ్యక్తిని ఎందుకు వెనకేసుకొస్తున్నారు? సాక్ష్యాలు తారుమారు చేయడం (బీఎన్ఎస్ 301 ప్రకారం) హత్యానేరంతో సమానమని మీకు తెలియదా? అవినాష్‌రెడ్డిని రక్షిస్తే తాడేపల్లి ప్యాలెస్ గుట్టు బయటపడదని మీరు భయపడుతున్నారా? మీకు, మీ ఫ్యామిలీకి ఏమైనా భయమా? ప్రతి దానికీ తెలుగుదేశం పార్టీని బూచిగా చూపిస్తూ ప్రజల్ని ఎల్లకాలం మోసం చేయలేరు. మీరు నిజంగా న్యాయ స్తులైతే, మీ మీద మీ చెల్లికి నమ్మకం ఉంటే.. ఆమె న్యాయం కోసం పరాయి గడప ఎందుకు తొక్కుతుంది? సొంత అన్న దగ్గర న్యాయం జరగదనే కదా ఆమె బయటకు వచ్చింది. నాడు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా ప్రవర్తించారు. కన్న తల్లికి, రక్తం పంచుకు పుట్టిన చెల్లికి కూడా న్యాయం చేయలేని మీరు అసలు మనుషులేనా? ఇంత దారు ణంగా, ఇంత అన్యాయంగా ఎలా ప్రవర్తిస్తారు? ఆస్తుల కోసం సొంత వాళ్లనే రోడ్డు మీదకు లాగడం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు.

### ఆడబిడ్డలకు అండగా ఉండేది తెలుగుదేశం

కులమతాలకు అతీతంగా, ఏ మహిళకు అన్యాయం జరిగినా వెనకడుగు వేయకుండా అండగా నిలిచేది ఒక్క తెలుగు దేశం పార్టీ మాత్రమే. బాధిత మహిళలకు రక్షణ కల్పించి వారికి న్యాయం చేసే వరకు పోరాడే చరిత్ర మా పార్టీది. మీలాగా అధికారం కోసం ఆడబిడ్డలను అవమానించే సంస్కృతి మాది కాదు. సొంత ఫ్యామిలీ ఆస్తులనే 'క్రెడిట్ చోరీ' చేసిన ఘనత మీది. ఇదే ధోరణి కొనసాగితే రేపు మీరు చరిత్రహీనుడిగా మిగిలిపోతారు. మహిళలను బజారుకు ఈడ్చి కోర్టుల చుట్టూ తిప్పుతున్న మిమ్మల్ని చూసి రాష్ట్రం అసహ్యించుకుంటోంది. సరైన సమయంలో మా మహిళలే మీకు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# గోల్డెన్ అవర్‌లో వేగంగా వైద్యసేవలు



- నలుగురికి తప్పిన ప్రాణాపాయం
- మార్కాపురం సమీపంలో ప్రమాదం
- ప్రమాద స్థలానికి నిమిషాల్లో చేరుకున్న 108
- సిబ్బంది తక్షణ స్పందన.. అత్యవసర వైద్యం
- నంద్యాల జిల్లాలోనూ క్షతగాత్రుల తరలింపు

మార్కాపురం(చైతన్యరథం): యర్రగొండపాలెం, మార్కాపురం జిల్లా: మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలం అనకుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి క్షతగాత్రుల ప్రాణాలను కాపాడారు. అత్యవసర వైద్య సేవల్లో ప్రతి నిమిషం ఎంత విలువైనదో ఈ ఘటన మరోసారి నిరూపించింది. అనకుంట సమీపంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు ప్రయా ణికులు గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు రెండు వాహనాలు భారీగా దెబ్బతిన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. కేవలం కొద్ది నిమిషాల్లోనే ప్రమాద స్థలానికి చేరుకుని గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేశారు. వారికి అక్కడికక్కడే మెరుగైన ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాపాయం లేకుండా చర్యలు చేపట్టారు. అనంతరం వైద్య పరిభాషలో అత్యంత కీలక మైన 'గోల్డెన్ అవర్' లోపే క్షతగాత్రులను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### నంద్యాల జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదం

నంద్యాల జిల్లా ఫరూక్ నగర్ సమీపంలో శనివారం ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుకు ప్రమాదం చోటుచేసుకుంది. ఆత్మకూరు నుంచి నంద్యాల వైపు ప్రయాణిస్తున్న బస్సు టైర్ అకస్మాత్తుగా పేలడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను, అనంతరం కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు దాదాపు 10 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ వాహనాలు ఘటన స్థలాని కి చేరుకుని గాయపడిన వారికి తక్షణ వైద్యసేవలు అందించి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాయి. ప్రస్తుతం గాయ పడిన వారందరికీ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సమయానికి స్పందించిన 108 అత్యవసర వైద్యసేవల కారణంగా పెద్ద ప్రమా దం తప్పింది.

# హనుమంతరాయ చౌదరికి ఘన నివాళి

మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతి పట్ల టీడీపీ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నేతలు ఘనంగా నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, శ్రీశైలం ఆలయ కమిటీ సభ్యులు ఏవీ రమణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు,



నేతలు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పార్టీ అభివృద్ధికి, ప్రజల సేవకు ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణం పార్టీకి తీరని లోటని, వారి క్రమశిక్షణ, సేవా దృక్పథం కార్యకర్తలకు ఆదర్శమని కొనియాడారు. వారి కుటుం బసభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# బనగానపల్లెలో వైసీపీకి భారీ షాక్

## మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక

బనగానపల్లె (చైతన్యరథం): నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన పలువురు కీలక వైసీపీ నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో దూదేకుల ఈదుర్ష, దూదేకుల దస్తగిరి, దూదేకుల భాష, దూదేకుల హుస్సేన్, బషీర్, ఫరీద్, పత్తికొండ మధు, పత్తికొండ రాముడు తదితరులకు మంత్రి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తను గౌరవిస్తామని, అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని జనార్దన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరామని ప్రకటించారు. ముఖ్యంగా గత 20 నెలలుగా బనగానపల్లె నియోజకవర్గంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు అంబల రామకృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, రమేష్‌బాబు, వలేపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గోవిందరాజ ఆస్థానం భక్తికి నిదర్శనం

తిరుపతి(చైతన్యరథం): శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతి మహోత్సవాల్లో చివరి రోజైన శనివారం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో గోవిందరాజస్వామివారి ఆస్థానం ఘనంగా జరిగింది. భక్తుడి చెంతకు భగవంతుడు రావడం అనే ఆర్యోక్తికి తార్కాణంగా వేంకటేశ్వరస్వామికి పరమ భక్తుడైన అన్నమాచార్యుడు వెలసిన అన్నమాచార్య కళామందిరానికి గోవిందరాజస్వామి ఉత్సవర్లు వేంచేయడం సంప్రదాయంగా కొనసాగుతోంది. అనంతరం గోవిందరాజస్వామి వారిపై అన్నమయ్య రచించిన సంకీర్తనలను ప్రాజెక్టు కళాకారులు సుమధురంగా ఆలపించారు. అంతకుముందు ఉదయం 7 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఊరేగింపుగా నాలుగు కాళ్ల మండపం, తీర్థకట్ట వీధి మీదుగా అన్నమాచార్య కళామందిరానికి తీసుకొచ్చారు. ఆస్థానం అనంతరం తిరిగి ఉదయం 10గంటలకు ఉత్సవమూర్తులను గోవిందరాజస్వామి వారి ఆలయానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీ నారాయణచౌదరి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు లత, ఇతర అధికారులు, కళాకారులు, పురప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న రికార్డు ఆదాయం

**30 రోజుల వ్యవధిలో రూ.7.19 కోట్లు**

**ఉగాది మహోత్సవాల ప్రభావం**



శ్రీశైలం(చైతన్యరథం): శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో హుండీ ఆదాయం రికార్డు స్థాయికి చేరింది. ముఖ్యంగా ఉగాది మహోత్సవాల సందర్భంగా భక్తులు పెద్దఎత్తున కానుకలు సమర్పించడంతో దేవస్థానానికి భారీ ఆదాయం లభించింది. దేవస్థాన అధికారులు నిర్వహించిన తాజా హుండీ లెక్కింపులో రూ.7,19,58,064 నగదు లభించింది. ఇది కేవలం 30 రోజుల వ్యవధిలో వచ్చిన ఆదాయం కావడం విశేషం. ఈ ఆదాయం గత నెలలతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. హుండీ లెక్కింపులో నగదు మాత్రమే కాకుండా విలువైన వస్తువులు కూడా స్వామివారికి భక్తులు సమర్పించారు. బంగారం: 122 గ్రాములు 200 మిల్లీగ్రాములు, వెండి: 6 కిలోల 550 గ్రాములు, విదేశీ కరెన్సీ: వివిధ దేశాలకు చెందిన నోట్ల రూపంలో స్వామివారికి కానుకగా సమర్పించారు.

**ఉగాది మహోత్సవాల ప్రభావం**

ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి భక్తులు శ్రీశైలం మల్లన్న ఆలయానికి పోటెత్తారు. హుండీ లెక్కింపు ప్రక్రియను ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ సిబ్బంది సమక్షంలో పారదర్శ కంగా నిర్వహించారు. సీసీటీవీ కెమెరాల నిఘాలో లెక్కించారు. భక్తులు సమర్పించిన విదేశీ కరెన్సీని బ్యాంక్ అధికారుల ద్వారా విలువ కట్టనున్నారు.

# లోక కల్యాణం, విశ్వశాంతి కోరుతూ రంజాన్ ప్రార్థనలు

- **ఆత్మనిగ్రహం, క్రమశిక్షణతోనే సమాజానికి మార్గదర్శనం**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



గాజువాక (విశాఖపట్నం) (చైతన్యరథం): లోక కల్యాణం, విశ్వశాంతి, సోదరభావాన్ని కాంక్షిస్తూ ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గాజువాకలోని ఈద్గా మైదానంలో జరిగిన వేడుకల్లో గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మత పెద్దలు ప్రసంగిస్తూ... రంజాన్ మాసం ఆధ్యాత్మిక శుద్ధీకరణకు, ఆత్మనిగ్రహానికి, ఓర్పున కు, కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు కేవలం ఆహార నియమాలకే పరిమితం కాకుండా శరీరం, మనస్సు, ఆత్మను ఏకంచేసి నైతిక క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడిపేలా ప్రేరేపిస్తాయని వివరించారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... రంజాన్ పవిత్ర మాసం మనిషిలో స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ, దయ, సానుభూతి వంటి మానవీయ విలువలను పెంపొందిస్తుందని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమలోని లోపాలను అధిగమించి, సానుకూల ఆలోచనలతో నైతిక జీవనం సాగించినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్గత శుద్ధీకరణ, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని, రంజాన్ సందేశం కూడా ఇదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ పండుగ ప్రతి ఇంట్లో శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- **సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**
- **నూజివీడులో ముస్లింలతో కలిసి రంజాన్ ప్రార్థనలు**
- **సొంత నిధులు రూ.15లక్షలతో కానుకల పంపిణీ**



నూజివీడు (చైతన్యరథం): రంజాన్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆలింగనంచేసుకుని పండుగశుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి పార్థసారధి సేవాగుణం చాటుకున్నారు. ప్రభుత్వ సాయంతో సంబంధం లేకుండా తన సొంత నిధులు సుమారు రూ.15 లక్షలతో 1,500 మంది పేద ముస్లింలకు నూతన వస్త్రాలను రంజాన్ కానుకలుగా అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముస్లింల సంక్షేమం కోసం ఇప్పటికే రూ.180 కోట్లు కేటాయించామని, వచ్చే బక్రీద్ నాటికి ఈద్గా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హజ్ యాత్ర కోసం కూటమి ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని తెలిపారు. అబ్దుల్ కలామ్‌ని రాష్ట్రపతిగా, షరీఫ్‌ని శాసనమండలి ఛైర్మన్ గా చేయడం ద్వారా ముస్లింలకు చంద్రబాబు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తు చేశారు. ముస్లింలకు రాజకీయ ప్రాముఖ్యతను ఇచ్చి అక్కున చేర్చుకున్న ఏకైక పార్టీ టీడీపీయేనన్నారు. పవిత్ర మక్కా యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం తరపున పూర్తి ఆర్థిక సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

రంజాన్ మాసం ప్రేమ, త్యాగం, క్రమశిక్షణకు ప్రతీక అని మంత్రి కొనియాడారు. "తమ సంపాదనలో 2.5 శాతం పేదలకు పంచడం (జకాత్) ద్వారా ధనిక, పేద తారతమ్యం లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలనే గొప్ప సందేశం ఇందులో ఉంది" అన్నారు. త్వరలోనే 'షాదీ ఖానా' పనులు పూర్తి చేసి సర్వసౌకర్యాలతో ముస్లింలకు అందుబాటులోకి తెస్తానని ఆయన వాగ్దానం చేశారు.

కడప, విజయవాడ దర్గాలను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ నియమించిన షేక్ నిజాముద్దీన్, పది మంది సభ్యులతో కూడిన కమిటీ చాలా బాగా పని చేస్తోందన్నారు. వారు చాలా తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ముస్లిం మత పెద్దలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిగ్గు తేల్చండి

- **దీపు మృతిపై 'ప్రత్యేక విచారణ' జరిపించండి**
- **ఏలూరు జిల్లా ఎస్పీకి మంత్రి పార్థసారధి ఆదేశం**
- **చాట్రాయిలో బాధిత కుటుంబానికి పరామర్శ**

నూజివీడు(చైతన్యరథం): చాట్రాయి మండలం చాట్రాయిలో ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన అంబటి దీపు అలియాస్ అనుదీప్ వర్షిత్ కుటుంబసభ్యులను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పరామర్శించారు. దీపు మృతి వెనుక అనేక అనుమానాలు ఉన్నాయన్న కుటుంబ సభ్యుల ఆవేదనను విన్న మంత్రి వారికి పూర్తి భరోసా కల్పించారు.

**నిష్పక్షపాత విచారణే లక్ష్యం**

ఈ కేసులో నిజానిజాలు నిగ్గుతేల్చేందుకు స్థానిక పోలీసులతో కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన అధికారులతో 'స్పెషల్ ఎంక్వైరీ' (ప్రత్యేక విచారణ) జరిపించాలని ఏలూరు జిల్లా ఎస్పీని మంత్రి ఆదేశించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, చెరువు గట్టు పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. బాధితులకు నమ్మకం కలిగేలా, వారు కోరుకున్న నిష్పక్షపాత అధికారి ద్వారా విచారణ జరిపించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

బాధిత తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి వారికి కొన్ని కీలక హామీలు ఇచ్చారు. బంధుప్రీతి, కులప్రీతి, ప్రాంతీయ లేదా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా విచారణ సాగుతుందని స్పష్టం చేశారు. ఒకవేళ విచారణలో అన్యాయం జరిగినట్టు తేలితేబాధ్యులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. "మీకు అన్ని విధాలా న్యాయం చేస్తాను, ధర్మాన్ని గెలిపిస్తాను" అని బాధితులకు మంత్రి మాట ఇచ్చారు.

తమ బిడ్డ మరణంపై నెలకొన్న నీలినీడలను తొలగించి నిజ నిజాలు బయటపెడతామని మంత్రి హామీ ఇవ్వడంతో బాధిత కుటుంబం కొంత ఉపశమనం పొందింది. మంత్రి వెంట పోలీసు అధికారులు, కూటమి నాయకులు, ఇతర ప్రతినిధులు ఉన్నారు.



# మహిళా ఉత్పత్తులకు ప్రోత్సాహం గ్రేట్

- ముందుకొచ్చి మరింత ప్రోత్సహించాలి
- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



విజయవాడ(చైతన్యరథం): ఈ రోజు దేశం మొత్తం ఉమెన్ ఎంపవర్‌మెంట్ నినాదంతో గ్రామగ్రామాన ముందుకువెళుతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. రూరల్ డెవలప్‌మెంట్‌లో ముఖ్యంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, లఖ్ పతి దీదీ ఈ కాన్సెప్ట్‌తో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు దేశ జనాభాలో సగం ఉన్నటువంటి మహిళలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విజయవాడలో శనివారం ఎలీప్ ఆధ్వర్యంలో మహిళల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను పెమ్మసాని చంద్రశేఖర్ సందర్శించారు. నిర్వాహకులు రమాదేవికి, వారి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. ఇప్పుడు అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండి యా, రమాదేవి ఎప్పటి నుంచో కూడా ఈ సంఘంలో ఉన్న సభ్యులందరూ కలిసి లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ని ప్రమోట్ చేస్తూ ఇక్కడ ఒక మంచి ఎగ్జిబిషన్ పెట్టారని పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. రకరకాల ప్రొడక్ట్స్, కొత్త కొత్త స్టార్టప్స్, అదే విధంగా మెచ్యూర్ అయిన ప్రొడక్ట్స్ అన్నీ తీసుకొచ్చి ఒక ప్లేస్‌లో పెట్టారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌కు అందరూ వచ్చి ఇలాంటి ఎంటర్‌ప్రెన్యూర్స్ అందరినీ కూడా ఎంకరేజ్ చేయాలని పిలుపు నిచ్చారు. కొన్ని స్టార్టప్స్ చూస్తుంటే చాలా ఇన్నోవేటివ్‌గా గ్రామీణ ప్రాంతాల్లోని వాళ్లకు ఉన్న సమస్యల నుంచి వచ్చిన సొల్యూషన్స్ లాగా కనిపిస్తున్నాయని వెల్లడించారు. దటీజ్ రియల్ ఎంట ర్‌ప్రెన్యూర్ షిప్ అని వ్యాఖ్యానించారు. ఒకళ్లు చెప్పకుండా మనమే సమస్యలను పరిష్కరించేలా నిలబడాలని అన్నారు. గ్రామాల నుంచి వచ్చిన మహిళలకు వారి ఉత్పత్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని వివరించారు. రుణాలు ఇప్పించి గ్రూప్‌లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రేపు కొంత మందికి చెక్కులు కూడా ఇస్తున్నారని తెలిపారు. విజయవాడ ప్రాంతంలో ఆరురోజుల ఎగ్జిబిషన్ ద్వారా ఇలా ప్రోత్సహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

## లక్ష్మీనరసింహ ఆలయ అభివృద్ధికి చర్యలు

- ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా చిన్నమండెం మం డలం దేవగుడిపల్లి గ్రామ పరిధిలోని జిల్లావాండ్లపల్లి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి కొనసాగుతున్న ఆలయ నిర్మాణ పనులను సమగ్రంగా పరిశీలించారు. పనుల నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. భక్తుల రాకపోకలు పెరిగే దృష్ట్యా మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 24న గవర్నర్ రాక



విశాఖపట్నం(చైతన్యరథం): గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈనెల 24వ తేదీన నగరానికి రానున్నారు. ఆరోజు రాత్రి తొమ్మిది గంటలకు నగరానికి చేరుకుని నోవాటెల్ హోటల్‌లో బస చేస్తారు. ఆ మరుసటి రోజు 25వ తేదీ ఉదయం 10 గంటలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ బయలుదేరి వెళతారు.

## ఐదేళ్లూ సైకో ముఠా విధ్వంసం మర్చిపోలేదు

- వైసీపీ నేతలకు అధికార మత్తు వదలలేదు
- 99 రోజులు జైలులో ఉన్నా పిన్నెల్లి బుద్ధి మారలేదు
- బెదిరింపు ధోరణికి చట్టమే సమాధానం చెబుతోంది
- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి



అమరావతి(చైతన్యరథం): ఈవీఎం ధ్వంసం, జంట హత్యల కేసులో 99 రోజులు జైలులో చిప్పకూడు తిన్న పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డికి బుద్ధి మారలేదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ నందరెడ్డి వ్యాఖ్యానించారు. చింత చచ్చిన పులుపు చావనట్లు పిన్నెల్లి తీరు ఉంది. రాష్ట్రంలో వైసీపీ పార్టీ ఇప్పటికీ అధికారంలో ఉందనే భ్రమలో వైసీపీ నేతలు అధికారులను బెదిరిస్తున్నారు. అధికారులను స్వేచ్ఛగా పని చేయకుండా వైసీపీ నాయకులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారం కోల్పోయి రెండు సంవత్సరాలు అయినా, తమ నాయకుడు జగన్‌రెడ్డి ఇంకా ముఖ్యమంత్రి అనే భ్రమలోనే వైసీపీ నేతలు ఉన్నారు. అధికారులకు వార్నింగ్‌లు ఇవ్వడం, బెదిరించడం వైసీపీ నాయకుల అధికార పిచ్చికి పరాకాష్ట. జైలు నుంచి బయటకు వచ్చినా పిన్నెల్లి మనసు ఇంకా జైలునే కోరుకుంటుంది. రెండేళ్ల క్రితం ప్రజలు ఇచ్చిన తీర్పు అప్పుడే వైపీపీ నాయకులు మర్చిపోయి మాట్లాడుతున్నారు. రప్పా, రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. గత ఐదేళ్లు వైసీపీ సైకో ముఠా చేసిన విధ్వంసం ప్రజలు మర్చిపోలేదు.. రాష్ట్రంలో విధ్వంసానికి తావులేదు.. కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇస్తోంది.

వైసీపీకి అధికారం అనే మత్తు పట్టుకుంది. ఆ మత్తు తగ్గేదాకా ఇలాంటి బెదిరింపులు, భ్రమలు కొనసాగిస్తూ అధికారులను బెదిరిస్తే చట్టం తన కర్తవ్యం నిర్వహిస్తుందని హెచ్చరించారు. వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకుని మసులుకుంటే మంచిది. సైకో బ్యాచ్ బెదిరింపులకు అధికారులు ఎవరు భయపడరాదని సూచించారు. చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ సమానమే. ప్రభుత్వం అధికారులకు పూర్తి రక్షణ కల్పిస్తుందని తెలిపారు.

# ఆర్డర్ చేస్తే ఇంటికే రైతుబజార్ కూరగాయలు

- ఏపీ మార్కెటింగ్ శాఖ సన్నాహాలు
- ఇప్పటికే కొన్ని జిల్లాల్లో అమలు
- రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు

అమరావతి(చైతన్యరథం): తాజా కూరగాయలను సరసమైన ధరల్లో అందించేందుకు ఏర్పాటు చేసిన రైతుబజార్లను ప్రభుత్వం ఇప్పుడు వినియోగదారుల ఇంటికే చేర్చుతోంది. ఏపీ మార్కెటింగ్ శాఖ ఇందుకు చర్యలు చేపట్టింది. యాప్‌లో ఆర్డర్ పెట్టుకుంటే కూరగాయలు, ఇతర ఉత్పత్తులను డోర్ డెలివరీ తెప్పించుకునేలా డిజి రైతుబజార్ పేరుతో వెబ్‌సైట్, యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని ఉపయోగించుకోవాలంటే డిజి రైతుబజార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ కావాలి. కూరగాయలతో పాటు అక్కడ లభించే పండ్లు, పూలు, నిత్యావసరాలు, ఆకుకూరల ఐచ్ఛికాలు కనిపిస్తాయి. మనకు కావాల్సిన వాటిని ఆర్డర్ పెడితే దగ్గరలో ఉన్న రైతుబజార్ నుంచి నేరుగా ఇంటికి తెచ్చి డెలివరీ ఇస్తారు. ఏపీ మార్కెటింగ్ శాఖ, మాచిట్ సంస్థ కలిసి ఈ సేవలను అందిస్తున్నాయి. ప్రస్తుతం ఈ యాప్ సేవలను విజయవాడ పటమట రైతుబజార్లో అందుబాటులోకి తెచ్చారు. దీంతో పాటు విశాఖపట్నంలో 11 రైతుబజార్లు, కాకినాడ, గుంటూరులో ఒక్కొక్క రైతుబజార్ ద్వారా సేవలు అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిజి రైతుబజార్ సేవలను విస్తరించే విధంగా మార్కెటింగ్ శాఖ ముందుకు సాగుతోంది.



# నూతన ఆర్టీసీ సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బెందాళం అశోక్



ఇచ్ఛాపురం (చైతన్యరథం): ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ వ్యాఖ్యానించారు. శనివారం ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామం బస్టాండ్ జంక్షన్ వద్ద నూతనంగా మంజూరు చేసిన ఆర్టీసీ బస్ సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు. ఆర్టీసీ బస్ సర్వీస్ మన ప్రాంతం నుండి ఇచ్ఛాపురం వెళ్ళుటకు మహిళలు, దివ్యాంగులు, విద్యార్థిని, విద్యార్థులకు ఈ బస్ సర్వీస్ అందుబాటులో ఉంటుందన్నారు. మెరుగైన ప్రయాణం కోసం ఆర్టీసీ సర్వీస్‌ను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర రూపురేఖలనే మార్చనున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్

● విశాఖపట్నం జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడె వెంకట పట్టాభిరాం



విశాఖపట్నం (చైతన్యరథం): అనకాపల్లిలో 1.35 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పనున్న స్టీల్ ప్లాంట్ వల్ల ఉత్తరాంధ్ర రూపురేఖలే మారి పోతుందని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖ ఉత్తర నియోజక వర్గంలోని 24వ వార్డు ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పై కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తరువాత ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ తీవ్రంగా శ్రమిస్తున్నా రన్నారు. నారా లోకేష్ చొరవ వల్లే అనకాపల్లిలో 2200 ఎకరాల విస్తీర్ణంలో ఒక లక్షా 35వేల కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దేశంలోనే అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కాబోతుం దన్నారు. దీని స్థాపన వల్ల 55వేల మందికి ప్రత్యక్షంగానూ, మరి కొన్ని వేల మందికి పరోక్షంగానూ ఉపాధి దొరుకుతుందన్నారు. దీన్ని 2029వ సంవత్సరం కల్లా పూర్తి చేసి వినియోగంలోకి తెస్తారన్నారు. ఇది కాకుండా 1234 కోట్ల రూపాయల పెట్టుబడితో ఎర్త్ మూవర్స్ సంస్థ, 784 కోట్ల రూపాయల పెట్టుబడితో రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ను ఉత్తరాంధ్రలో నెలకొల్పుతుం దన్నారు. గ్రీన్ హైడ్రోజన్ సిటీ ప్రాజెక్ట్, క్లీన్ టెక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మెడ్ టెక్ జోన్, బిక్యా టెక్స్టైల్స్ తదితర ప్రాజెక్టుల నిర్మాణంతో ఉత్తరాంధ్ర అన్నింటా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం మండల కేంద్రంలోని శివన్నపేట జామ్ మసీదులో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా శు క్రవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ అందరికీ శాంతి, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఎమ్మెల్యే రంజాన్ తోఫా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సోదరులు, ఏఎంసీ ఛైర్ పర్సన్ కద్రక కళావతి, మండల కన్వీనర్ కె.వి. కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, సుకేష్, కిషోర్, రామకృష్ణ, శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రజలకు వివరించాలి : మంత్రి అచ్చెన్నాయుడు

●ప్రజాదర్బార్‌లో సమస్యలకు పరిష్కారం

●రూ.2 లక్షల రూపాయలు పార్టీ తరపున బీమా చెక్కును, ఎన్ లక్ష్మికి అందజేసిన మంత్రి



నిమ్మాడ (చైతన్యరథం): ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని, 20 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించాలని సూచించారు. అంతేకాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ వినతులు సమర్పించారు. మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని అన్నారు. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ కాలంలో మంజూరైన గృహ నిర్మాణాలు మధ్యలో ఆగిపోయిన విషయంపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఆగిపోయిన ఇళ్ల పనులను మళ్లీ ప్రారంభించి పూర్తి చేస్తే, సంబంధిత బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రి లబ్ధిదారులకు స్పష్టం చేశారు.

కోటబొమ్మాళికి చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున రూ.2 లక్షలు భీమా చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ప్రతి కార్యకర్తకి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు వస్తాయని లబ్ధిదారులకు మంత్రి హామీ ఇచ్చారు. కొత్త పింఛన్లు త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండల నాయకులు పాల్గొన్నారు.

# ఇంద్ర పుష్కరిణి అభివృద్ధికి శంకుస్థాపన

●అరసవల్లిని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు : ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): అరసవల్లిలోని శ్రీసూర్యనారాయణ స్వామి దేవాలయం పరిధిలో ఉన్న ఇంద్ర పుష్కరిణి ఆధునికీకరణ పనులకు రూ.4 కోట్లతో శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ కలిసి ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఇంద్ర పుష్కరిణి పునరుద్ధరణలో భాగంగా నీటి శుద్ధి, పుష్కరిణి ప్రాంగణ అభివృద్ధి, భక్తులకు సౌకర్యవంతమైన స్నాన వేదికలు, భద్రతా ఏర్పాట్లు వంటి పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పనులు పూర్తయ్యే సరికి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పవిత్ర క్షేత్రమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం ఇక్కడికి విచ్చేస్తారని, వారికి అన్ని విధాలా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఇంద్ర పుష్కరిణి అభివృద్ధి ద్వారా పరిశుభ్రత, నీటి నాణ్యత మెరుగుపడి భక్తులు సురక్షితంగా స్నానం చేయగలుగుతారని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, భవిష్యత్తులో అరసవల్లిని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధికారులు, ఆలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధి చేసే దిశగా కృషి చేయండి

●నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట (చైతన్యరథం): పాడి పరిశ్రమను అభివృద్ధి చేసే దిశగా పాడి రైతులతో పాటు అధికారులు కృషి చేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. జలుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పాగోడు గ్రామంలో నిర్వహించిన మెగా పశు వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల ఆర్థికాభివృద్ధిలో పశుసంవర్ధక రంగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులు రైతులకు అదనపు ఆదాయ వనరుగా నిలుస్తున్నాయని, వాటి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అవసరమని అన్నారు. ఇలాంటి ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా రైతులకు మంచి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. పశువులకు సమయానికి వైద్య సేవలు అందించడం ద్వారా వ్యాధులను నివారించడంతో పాటు పాల ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కోసం తాను ఎప్పటికీ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ శిబిరంలో పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు.

# ఉత్కృష్ట సేవా పురస్కారానికి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభినందన

విజయనగరం(అయ్యన్నపేట): ఇటీవల కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఉత్కృష్ట సేవా పురస్కారం సాధించిన జిలా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రత్యేకంగా సత్కరించి, అభినందించారు. డిపార్ట్మెంట్లో ఉన్నతాధికారులకు సుదీర్ఘకాలంగా నిష్పక్షపాతంగా, అంకితభావంతో సేవలు అందించడంతోపాటు నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, దర్యాప్తు, ప్రజా భద్రత, ఇంటెలిజెన్స్ వంటి విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఉత్కృష్ట సేవా పతకం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరింత నిబద్ధతగా వ్యవహరించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు.

# జీతే రహెూ... చింతమనేని బేటా

**●రంజాన్ వేళ మనసారా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను మనసారా దీవించిన ముస్లిం కుటుంబాలు**

**● నియోజకవర్గంలో 1500 కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేత**



దెందులూరు (చైతన్యరథం): "జీతే రహో...చింతమనేని బేటా.. నువ్వు మా ఇంట్లో ఎల్లపుడు మా పెద్ద కొడుకుతో సమానం": రంజాన్ తోఫా పంపిణీ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మనసారా ముస్లిం కుటుంబాలు దీవించాయి. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు తాను కూడా ఆ కుటుంబాల్లో ఒక సభ్యునిగా భావిస్తు చింతమనేని చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రతి ఏటా రంజాన్ తోఫాను అందిస్తు పండుగను మరింత ఆనందంగా జరుపుకునేందుకు దోహదపడుతున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ ఏడాది సైతం నియోజకవర్గ పరిధిలోని 4200 మంది పేద ముస్లిం ప్రజలకు చెందిన దాదాపు 15వందల కుటుంబాలకు రంజాన్ తోఫాను అందించారు. ప్రతి కుటుంబానికి పావు కేజీ సేమియా, పావు కేజీ పంచదార, లీటర్ పాలతో పాటు కుటుంబంలోని సభ్యుల ఆధారంగా వారికి మటన్‌ను కూడా అందించారు. ఇందుకోసం దాదాపు 1400 కేజీల మటన్‌ను ప్రత్యేకంగా కటింగ్ చేయించి ఆయా గ్రామాలకు స్థానిక కూటమి నాయకుల చేత పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా పెదపాడు మండలంలోని వట్లూరు వద్ద గల మసీదులో జరిగిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రంజాన్ తోఫాను స్వయంగా ముస్లిం సోదర సోదరీమణులకు అందించగా వారు ఎంతో ఆప్యాయంగా ఎమ్మెల్యేని పలకరిస్తూ ఎమ్మెల్యేకి ఖీర్ తినిపించారు. అనంతరం పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామంలో జరిగిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని ముస్లింలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా తమ పండగలో తాను కూడా భాగస్వామ్యం అవుతూ రంజాన్ తోఫాను అందిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గోవుల అందాల, పాల పోటీలు ప్రారంభం

**● కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి**



ద్వారకాతిరుమల (చైతన్యరథం): పూర్వీకులు మనకు సారవం తమైన నేలను వారసత్వంగా ఇస్తే దానిని మనం విషతుల్యం చేస్తున్నామని.. గో ఆధారిత వ్యవసాయంతో దాన్ని ఉత్తేజవంతంగా చేసే భాధ్యత మనపై ఉంది' అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ద్వారకాతిరుమల మార్కెట్యార్డులో ఈనెల 22 వరకు నిర్వహించే గోవుల పాల, అందాల పోటీ లను శుక్రవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ పోటీల్లో పుంగునూరు ఆవులు 24, గిత్తలు 16, ఒంగోలు ఆవులు 45, గిత్తలు ఆరు మొత్తం 91 ఆవులు, గిత్తలు పాల్గొన్నాయి. శుక్రవారం గోవుల పాదుగులను ఖాళీ చేసే ప్రక్రియ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతీ ఏటా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ద్వారకా తిరుమలలో జరిగే పోటీలకు విశేష స్పందన ఉందని ఎమ్మెల్యే తెలిపారు. పోటీల నిర్వాహకులు, గోజాతి సంరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు యు.చక్రపాణి, ఏఎంసీ చైర్మన్ వై.బ్రహ్మరా జును వారు అభినందించారు. కూటమినేతలు పాల్గొన్నారు.

# ముస్లిం... మైనారిటీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**● రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ముస్లిం... మైనారిటీల అభివృద్ధి... సంక్షేమానికి కట్టుబడి ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని స్థానిక నెహ్రూనగర్ ఈద్గా, సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన ముస్లిం మైనారిటీల మత పరమైన ప్రార్ధనలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వ బరకాతుహ్ అంటూ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మనం అందరూ ఒకే దేవుని సృష్టులం, భగవంతుని మార్గంలో ఐక్యంగా నడవాలని రంజాన్ పవిత్ర మాసం మనకు సూచిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈ సోదరత్వాన్ని పెంచుతోందని, మతం, కులం, మతపరమైన విభేదాలను మరచి, పేదలు, రైతులు, యువత, మహిళల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఈ మహత్తరమైన రంజాన్ పండుగ సందర్భంగా మీతో కలిసి ఆ అల్లాహ్‌ను ప్రార్థించే అవకాశం ఇచ్చినందుకు అల్లాహ్‌కు, నా ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనాలు ఇవ్వటం టీడీపీ హయాంలోనే ప్రారంభమైందని, మైనార్టీ వర్గాల అభివృద్ధికి ఏపీలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల పెండింగ్ బకాయిలను విడుదల చేసిందన్నారు. సుమారు 5,000 మంది ఇమామ్‌లకు ఆరు నెలల గౌరవ వేతనం కింద రూ.30 కోట్లు, మరో 5,000 మంది మౌజన్లకు ఆరు నెలల బకాయిల కింద రూ.15 కోట్లు విడుదల చేసిందన్నారు. మొత్తం దాదాపు 5 వేల మసీదులకు సంబంధించి రూ. 45 కోట్లను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి సంబంధించి... దూదేకుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. హజ్ హౌస్‌ల నిర్మాణం, వక్ఫ్ ఆస్తుల రక్షణ, పోస్ట్ - మ్యాట్రిక్ స్కాలర్‌షిప్‌లు తదితర సంక్షేమ పథకాల్లో ముస్లిం విద్యార్ధులకు ప్రభుత్వం ప్రత్యేక భరోసా ఇచ్చిందని, 2026-27 బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమ నిధిని రూ.6090 కోట్లకు పెంచిందన్నారు. తన సోదరులైన ముస్లిం మైనారిటీలు ఆరోగ్యం, సుఖశాంతులతో జీవించాలని ఆ అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

# యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**●రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి వెల్లడి... జాబ్ క్యాలెండర్‌పై హర్షం వ్యక్తం**



రాజానగరం (చైతన్యరథం): రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను సమూలంగా పరిష్కరించి యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు. యువత భవిష్యత్తు బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ఉద్యోగావకాశాలను పెంచడం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తోందని తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగంలో ఖాళీల భర్తీతో పాటు ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా కూడా భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశ్రమలు, ఐటీ, సేవా రంగాల్లో కొత్త అవకాశాలను తీసుకురావడం ద్వారా రాష్ట్రాన్ని ఉపాధి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.

జాబ్ క్యాలెండర్ అమలు ద్వారా ప్రతి శాఖలో ఖాళీలను గుర్తించి, పారదర్శకంగా మరియు సమయపాలనతో నియామకాలు చేపట్టే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్ణీత కాలపట్టిక ప్రకారం నిర్వహించడం ద్వారా నియామక ప్రక్రియలో వేగం తీసుకురావడమే కాకుండా, యువతలో నమ్మకం పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇది నిరుద్యోగ యువతకు ఒక స్పష్టమైన మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

యువగళంలో ఇచ్చిన హామీ మేరకు నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ విడుదల చేయించడం యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లేనని ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేయడం యువతకు మరింత భరోసా కలిగించే విషయమని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రతి ఏడాది ఉద్యోగ అవకాశాలపై స్పష్టత ఏర్పడి, యువత తమ భవిష్యత్తు ప్రణాళికలను సులభంగా రూపొందించుకోగలుగుతారని తెలిపారు.

గ్రూప్-1, గ్రూప్-2, పోలీస్, విద్య, వైద్య, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల్లో పెద్దఎత్తున నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, ఇప్పటికే పలు విభాగాల్లో నియామక ప్రక్రియ వేగవంతమైందని చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని నోటిఫికేషన్లు విడుదల చేసి, అర్హత గల యువతకు విస్తృత అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "యువతకు ఉపాధి కల్పన మా ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత. ప్రతి అర్హత గల యువకుడికి సమాన అవకాశాలు కల్పిస్తూ, వారి భవిష్యత్తును బలోపేతం చేయడమే మా లక్ష్యం. రాష్ట్రాన్ని ఉపాధి కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది" అని అన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈద్గా ఉత్సవం

**● అల్లాహ్ కృప కోసం ప్రార్థించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో రంజాన్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల ఈద్గా మైదానంలో ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్థనలలో వేల మంది ముస్లిం సోదరులు పాల్గొని అల్లాహ్ కృప కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనం. మన జగ్గయ్యపేట ఎప్పుడూ మతసామరస్యానికి చిరునామాగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని గౌరవిస్తూనే, పక్క మతాల పట్ల గౌరవం కలిగి ఉండాలి. అప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. మన ప్రభుత్వం మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని. ఈద్గా అభివృద్ధి కోసం మేము చేసిన చిన్న ప్రయత్నాన్ని గుర్తించిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు. అందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. నెట్టెం రఘురాం (కేడీసీసీ చైర్మన్) మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి ఉండాలనేదే ఈ పండుగ ఇచ్చే గొప్ప సందేశం. ఈరోజు ఇక్కడ వేలాది మంది సోదరులను చూడటం సంతోషంగా ఉంది. కూటమి ప్రభుత్వం మైనార్టీల ఆర్థిక పురోభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. బ్యాంకింగ్ మరియు ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా ముస్లిం సోదరులు మరింత ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గంలోని అచ్చంపేట, క్రోసూరు, పెదకూరపాడు, బెల్లంకొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పంపిణీ చేశారు. నాలుగు మండలాలకు చెందిన మొత్తం 46 మంది లబ్ధిదారులకు రూ.29,08,965 విలువైన చెక్కులను నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనారోగ్యం భారినపడి కష్టకాలంలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ నిధి నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి అర్హులైన వ్యక్తికి సహాయం అందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు.

## దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): దివ్యాంగులకు చేయూతగా ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తన కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని 20 మంది దివ్యాంగులకు శివ శక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన బ్యాటరీ ట్రై సైకిల్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని జీవీ పేర్కొన్నారు. "దివ్యాంగ శక్తి" పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా సుమారు 12.76 లక్షల మంది దివ్యాంగులు మరియు వారి సహాయకులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 207 కోట్ల సబ్సిడీ భారం భరిస్తోందని జీవీ తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రూ. 3,000గా ఉన్న దివ్యాంగుల పెన్షన్ను రూ. 6,000కు పెంచినట్లు గుర్తు చేశారు. దివ్యాంగులకు భరోసా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. రూ.40 వేల విలువ చేసే బ్యాటరీ ట్రైసికిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. శివశక్తి ఫౌండేషన్ దివ్యాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఫౌండేషన్ నుండి పంపిణీ చేసిన బ్యాటరీ ట్రై సైకిల్ ను జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే ఈ ట్రైసికిళ్లు సుమారు 40 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలవని వివరించారు. కార్యక్రమంలో జెడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న పెమ్మసాని

గుంటూరు (చైతన్యరథం): కఠిన ఉపవాస దీక్షలను భక్తి శ్రద్ధలతో పూర్తిచేసుకుని, రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరులోని స్థానిక ముస్లిం కళాశాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహమ్మద్తో కలిసి పెమ్మసాని శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపవాసం ద్వారా సాధించే నియమం, సహనం, సేవా భావం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. మత భేదాలు లేకుండా మనుషుల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ పండుగ మనలో పరస్పర గౌరవం, ప్రేమ, దాతృత్వం పెంపొందించే పండుగగా నిలుస్తుందని, ఇలాంటి పర్వదినాలు సమాజాన్ని ఏకం చేసే శక్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): కోనయాపాలెం సొసైటీలో రైతుల అభివృద్ధి, వ్యవసాయ బలోపేతానికి పెద్దపీట వేస్తూ రూ.1 కోటి 30 లక్షల రుణ పంపిణీ చెక్కులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ మరియు కూటమి నేతలతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబించింది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ...** రైతే దేశానికి వెన్నెముక అని, రైతు అభ్యున్నతే రాష్ట్రాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎన్నో ప్రాధాన్య కార్యక్రమాలు చేపడుతోందని, ప్రతి రైతు కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి జరుగుతోందని వివరించారు.

**ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ...** సహకార రంగం రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. రైతులకు అవసరమైన సమయంలో తక్కువ వడ్డీపై రుణాలు అందించడం ద్వారా వారి కుటుంబాలకు, పంటల సాగుకు మేలు జరుగుతుందని తెలిపారు. సహకార సొసైటీల ద్వారా అందించే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.

## దాతృత్వానికి ప్రతీక రంజాన్... శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): రంజాన్ పండుగ పరస్పర గౌరవం, సహకారం, దాతృత్వానికి ప్రతీక అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ కు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత గుంటూరు నగరంలోని ఉర్దూ బాలుర హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఈద్గాలో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వమానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ముస్లిం కళాశాల వద్ద కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్తో కలిసి ప్రత్యేక నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. తనకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే నసీర్ ధన్యవాదాలు తెలిపారు.

## శాంతిభద్రతలకు కట్టుదిట్టమైన చర్యలు : ఎమ్మెల్యే యార్లగడ్డ

**◆గన్నవరం, రామవరప్పాడుల్లో అత్యాధునిక పోలీస్ స్టేషన్ల నిర్మాణం**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రజల భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం గన్నవరం ఎయిర్పోర్ట్లో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, గన్నవరం సీఐ శివప్రసాద్, హనుమాన్ జంక్షన్ సీఐ ఎల్. రమేష్, ఆత్కూరు ఎస్ఐ లక్ష్మీ నరసింహామూర్తితో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శాంతిభద్రతల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించి, పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న గన్నవరం పోలీస్ స్టేషన్ను రూ.3 కోట్ల వ్యయంతో అన్ని ఆధునిక సదుపాయాలతో కూడిన G+3 భవనంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తన హయాంలోనే ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. ఈ నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వంపై భారం లేకుండా జూ= నిధులు మరియు ఎన్నారై (NRI)ల సహకారంతో సమీకరించి, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం రూపొందించిన నిర్మాణ ప్రణాళికను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. విజయవాడ రూరల్ పరిధిలోని 9 గ్రామాల ప్రజల సౌకర్యార్థం రామవరప్పాడులో నూతన పోలీస్ స్టేషన్ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన స్థల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.

## మత సామరస్యమే సమాజ బలం - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**◆ రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుభాకాంక్షలు**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవిని ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంపాలెంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శ్రీ భ్రమర టౌన్ షిప్స్ అధినేత గళ్ళా రామచంద్రరావు ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రంజాన్ మాసం ఆధ్యాత్మికత, నియమ నిష్ఠలకు ప్రతీక అని, నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా ఆత్మశుద్ధిని పొందుతూ, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే రంజాన్ ప్రత్యేకత అని వివరించారు. ఈ పవిత్ర నెల మనకు త్యాగం, సహనం, దానధర్మాలు వంటి గొప్ప విలువలను గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ముస్లిం సోదరులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మత సామరస్యానికి ప్రాధాన్యత ఇస్తూ, ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నిండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

# పంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభం

## స్థలదాత వెంకటేశ్వరరెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే కాకర్ల




ఉదయగిరి (చైతన్యరథం): వింజమూరు మండలం ఏ.కిస్తీపురం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ.32 లక్షల అంచనాతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ప్రారంభించారు. గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలను మరింత సులభంగా, వేగవంతంగా అందించే ఉద్దేశంతో నిర్మించిన ఈ నూతన కార్యాలయం గ్రామ పాలనలో కీలక కేంద్రంగా నిలవనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. గ్రామపంచాయతీకి ప్రత్యేక భవనం ఏర్పడడం వల్ల ప్రజలకు అవసరమైన పౌరసేవలు ఒకే చోట అందుబాటులోకి రావడంతో పాటు, గ్రామ పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగనుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లక్కు వెంకటేశ్వర రెడ్డి 5 సెంట్ల భూమిని దానంగా ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. గ్రామాభివృద్ధిని ముందుంచుకుని ఆయన చేసిన ఈ సేవ ప్రశంసనీయమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. స్థలదాత లక్కు వెంకటేశ్వర రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తూ, గ్రామాల అభివృద్ధిలో ఇలాంటి సేవాస్ఫూర్తి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ దాట్ల రమణారెడ్డి పంచాయతీ భవనమును నిర్మించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే సమాజాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు పారదర్శక పరిపాలన అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏ.కిస్తీపురం గ్రామానికి నూతన గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా ఉండటమే కాకుండా, గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఊతమిస్తుందని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాలొన్నారు.



## సంతోషంగా... సందడిగా.. ఆనందంగా.. ఆహ్లాదంగా

# నారా దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలు

అనంతపురం (చైతన్యరథం): తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడుగా.. నారా దేవాన్ష్ ఎదగాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మనుమడు, మంత్రి నారా లోకేశ్ తనయుడు దేవాన్ష్ జన్మదినం సందర్భంగా 50 డివిజన్లు, 4పంచాయతీల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రెయిన్‌బో పాఠశాలలో అనాథ పిల్లల మధ్య సందడి చేశారు. కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఎమ్మెల్యే, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. పిల్లలకు బుక్కులు, పెన్నులు అందజేశారు. ప్రభుత్వాసుపత్రి వద్ద రోగులకు, అటెండర్లకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. నారా దేవాన్ష్ ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి వెళ్ళాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తాత, తండ్రి పేరు నిలబెట్టేలా ఇప్పటికే రాణిస్తున్నారన్నారు.

# అన్నదాతలకు అవరమైనన్ని గోనెసంచులివ్వండి

## ధాన్యం సేకరణ కేంద్రం తనిఖీలో ఎమ్మెల్యే ప్రశాంతి



కోవూరు (చైతన్యరథం): విడవలూరులోని వావిల్ల రోడ్ లో ధాన్యం సేకరణను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులు, మిల్లర్లతో మాట్లాడారు. రైతులకు లారీలు, ధాన్యం కొనుగోలుకు సంబంధించి గోనె సంచులు కొరత లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు అధికారులు నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలి రైస్ మిల్లర్లకు, రైతులకు మధ్య వారధిగా సొసైటీలు, అధికారులు పనిచేయాలన్నారు. నాయకులు సమన్వయం చేసేలా చూడాలన్నారు. ఆకస్మికంగా నిర్వహించిన తనిఖీల్లో రైతులు తెలిపిన సమస్యలను జేసీతో ఎమ్మెల్యే ప్రశాంతి ఫోన్లో మాట్లాడారు. వెంటనే రైతులకు అవసరమైన చర్యలు తీసుకొని అవసర నిమిత్తం ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు రైతులకు కావాల్సిన గోనె సంచులు ఏర్పాటు చేయాలని, అలాకాకుండా రైస్ మిల్లర్లు ఏవైనా అవకతవకులకు పాల్పడితే తనకు వెంటనే ఫిర్యాదుచేయాలని ఎమ్మెల్యే రైతులకు, సొసైటీ అధికారులను కోరారు.




## డాక్టర్ గణేష్ కుమార్ టీం ఆధ్వర్యంలో

# 47వ డివిజన్‌లో ప్రత్యేక ఫాగింగ్

నెల్లూరు (చైతన్యరథం): మంత్రి నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరం 47వ డివిజన్‌లో దోమల నివారణ కోసం ప్రత్యేక ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు నాయకత్వంలో, 47వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ఆధ్వర్యంలో వాహనాల ద్వారా దోమల నివారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిద్ధ కళాచారి, ఉపాధ్యక్షుడు మదనంభేటి మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, బూత్ ఇన్‌చార్జ్‌లు వీరమల్లు చంద్ర, కంచి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మసీదులు, దర్గాల పరిసరాల్లో లైమ్, బ్లీచింగ్‌తో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి పరిశీలించారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా మసీదుల ప్రాంగణాల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేశారు.



# నేడు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

## కార్పొరేషన్ అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన కోటంరెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్ పడారుపల్లిలో 27 కోట్ల రూపాయలతో పూర్తి చేసిన అభివృద్ధి పనల ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను కార్పొరేషన్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. 23వ డివిజన్‌లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నగర మేయర్ దేవరకొండ సుజాత హాజరవుతారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 26 డివిజన్ లలో కూటమి నాయకుల సమక్షంలో స్థానిక ప్రజలచే ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని గిరిధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రజలందరూ ఈ మహోత్తర కార్యక్రమంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ పనుల్ని వేగవంతం చేయండి

## కాంట్రాక్టర్లకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం



జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు సాగునీరందించే పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ పనులను వేగవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. నియోజకవర్గంలో పలు చోట్ల జరుగుతున్న పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. కనగానపల్లి మండలం శివపురం పంచాయతీ, రామగిరి మండలం పేరూరు పంచాయతీల పరిధిలో పనులను ఆమె చూశారు. పనులు ఎంత వరకు వచ్చాయి, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా, ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే అంశాల గురించి తెలుసుకున్నారు. అనుకున్న లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలన్నారు. రైతులు కూడా సహకరించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని ఆమె సూచించారు. మరోవైపు ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులపై కూడా ఆమె ఫోకస్ పెట్టారు. పేరూరు, భానుకోట ప్రధాన రహదారి నుంచి శివపురం కొట్టాల గ్రామంలోకి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా, వాటిని ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. 90 లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న రోడ్డును స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ఉండాలని సూచించారు. మండల పరిధిలో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని ఆమె కాంట్రాక్టర్లను ఆదేశించారు.



# ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా తోలుబొమ్మల కళాకారిణి శివమ్మకు సన్మానం

రాప్తాడు (చైతన్యరథం): ధర్మవరం మండలం నిమ్మలకుంటకు చెందిన తోలుబొమ్మల కళాకారిణి శివమ్మను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా సన్మానించారు. ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శివమ్మకు కళారత్న (హంస) అవార్డు 2026 అందుకున్నారు.

50వేల నగదు, మొమెంటో, సర్టిఫికెట్ అందజేశారు. ఈ నేపథ్యంలో ఆమె శనివారం తన కుటుంబ సభ్యులతో పాటు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆమెను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా అభినందించారు. నేటి ఆధునిక యుగంలో తోలుబొమ్మల కళ అంతరిపోతున్న తరుణంలో నిమ్మల కుంట వాసులు ఆ కళకు జీవం పోస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తనకు కూడా తోలుబొమ్మలాట అంటే చాలా ఇష్టమని సునీత అన్నారు. ఈ కళను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. మరోవైపు శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు, రైతులు, నాయకులు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. వీటి పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిశీలించాలన్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని ఆదేశించారు.

# జిల్లా టీడీపీ పెద్ద దిక్కును కోల్పోయింది

## ఉన్నం మృతికి ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా సంతాపం



అనంతపురం (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మరణంపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఆయన స్వగ్రామం ఎర్రంపల్లి గ్రామానికి వెళ్లారు. ఆయన భౌతిక ఖాయాన్ని సందర్శించారు. జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ హనుమంతరాయ చౌదరి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. పార్టీకి సుదీర్ఘకాలం పాటు ఆయన ఎనలేని సేవలందించారన్నారు. 4రోజుల క్రితం ఆస్పత్రిలో పరామర్శించానని.. ఆరోగ్యం నుంచి కోలుకుంటారని అనుకుంటే ఇంతలోనే ఈ విషాద వార్త అందిందన్నారు. ఆయన జిల్లా రాజకీయాల్లో గుర్తుండిపోయే నేత అన్నారు. దాదాపు పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా సుదీర్ఘమైన సేవలందించారన్నారు. ఆయన క్రమశిక్షణగా ఉండటంతో పాటు అందరితో ఎంత స్నేహపూర్వకంగా మెలిగేవారన్నారు. వయసులో ఎంత చిన్న వారైనా సరే చాలా గౌరవంగా మాట్లాడే వారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# పెద్దాయనకు ఘనంగా నివాళులు

కళ్యాణదుర్గం (చైతన్యరథం): నియోజకవర్గంలో పెద్దాయనగా పిలిచే నాయకుడు, వార్డు మెంబర్ నుంచి రాష్ట్ర స్థాయి పదవి చేపట్టి తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించిన నేత మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణం జిల్లా పార్టీకి, కళ్యాణదుర్గం నియోజకవర్గానికి తీరని లోటని ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు..గత 60 రోజులుగా అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారన్నా విషయం తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఉన్నం స్వగ్రామం యర్రంపల్లి గ్రామంలో వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు వారి సతీమణి లక్ష్మీదేవి, కుమారుడు మారుతి చౌదరిని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.

# సైకో జగన్‌కు జనమంటే మహా చులకన

## అప్రమత్తంగా ఉండాలని కదిరి ఎమ్మెల్యే ప్రసాద్ పిలుపు



కదిరి (చైతన్యరథం): తన తండ్రి పాలనలో రూ.43 వేల కోట్లు కలిగిన జగన్... చట్ట ప్రకారం తల్లి, చెల్లికి రెండు భాగాలు ఎందుకు ఇవ్వరని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నిలదీశారు. ఇది జగన్ కుటుంబ సమస్య కాదని తల్లీ కూతుళ్ల తరుఫున మహిళా లోకం ఆవేదన అని పేర్కొన్నారు. శనివారం ఆయనొక ప్రకటన విడుదల చేస్తూ తమ ఆస్తి హక్కుకు రక్షణ ఉండాలంటే మహిళా లోకం జగన్ ను నిలదీయాలని పిలుపునిచ్చారు. జగన్ను ఆవహించి ఉన్న ధన పిశాచాన్ని వదలగొట్టకపోతే ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. ఉచ్ఛ నీచాలు మరిచిన ధన పిశాచికి రాజకీయాల్లో ఉండేందుకు అర్హత ఉందా అని ప్రశ్నించారు. సునీతకు అండగా నిలిచి మహిళల ధన, మాన, ప్రాణాల్ని, ఆస్తి హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిని, చెల్లిని గౌరవించే భారతీయ సంప్రదాయాన్ని కాపాడుకోవాలన్నారు. చెల్లికన్నా బాబాయ్‌ని నరికి నరికి చంపించిన అవినాష్ ఎందుకు ఎక్కువ అయ్యాడని నిలదీశారు. రక్తపు మడుగును క్లీన్ చేయించి సాక్ష్యాధారాల్ని అవినాష్ ఎందుకు ధ్వంసం చేయించాడో చెప్పాలన్నారు. అవినాష్‌ను రక్షించకపోతే తాడేపల్లి ప్యాలెస్ ఫోల్ల గుట్టు రట్టు చేస్తాడని భయమా అన్న అనుమానం కలుగుతోందన్నారు. టీడీపీ బూచి చూపి ప్రజల్ని ఎల్లకాలం మోసం చేయడమ సాధ్యం కాదన్నారు. ఎవరైనా సరే బాధిత మహిళలకు అండగా నిలిచిన చరిత్ర టీడీపీదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సొంత కేసులు, అక్రమ ఆస్తుల కోసం తాకట్టు పెట్టిన చరిత్ర జగన్ ది అని ఎద్దేవా చేశారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయని వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. 2004 లో తన ఆస్తి రూ.1.74 కోట్లు అని జగన్ ఆదాయపు పన్ను శాఖకు చూపించిన అంశాన్ని గుర్తు చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ.43 వేల కోట్లు అక్రమార్జన చేశాడని సీబీఐ న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. తన పాలనలో ఒక్క మద్యం కుంభకోణంలోనే రూ.3,500 కోట్ల అక్రమార్జన చేసినట్టు సిట్ నిర్ధారించింది. విషపూరిత మద్యం వల్ల 30 వేల మంది మహిళల మాంగళ్యాలు మంటగలిసాయి. తన పాలనలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్ మాఫీయా ద్వారా వేల కోట్లు అక్రమార్జన చేశాడు. అతి తక్కువ కాలంలో లక్షల కోట్ల ఆస్తులకు జగన్ అధిపతి ఎలా అయ్యారు? న్యాయంగా సంపాదించడం తప్పు కాదు. కానీ ఆర్థిక ఉగ్రవాది, టెర్రరిస్ట్ కన్నా ప్రమాదం అని న్యాయ కోవిదులు చెప్పారు. ధనార్జన తప్పు కాదు కానీ ధన పిశాచం సమాజాన్నే అల్లకల్లోలం చేస్తుంది. జగన్ ధన పిశాచి అయ్యాడు. తన పాలన ఘోరాలు, నేరాల మయం అయింది. ఇలాంటి వారికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉన్నదా ప్రజలు ఆలోచించాలి. కుల, మత ప్రాంతీయ తత్వాలు రెచ్చగొట్టి కుతంత్రపు వాదనలతో ప్రజలను మోసం చేస్తున్నాడు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తల్లి చెప్పింది తప్పు అంట. చెల్లెళ్లు చెబుతున్నది తప్పంట. సీబీఐ ఛార్జ్ షీట్ తప్పంట. ప్రతిపక్షాలు చెప్పేవన్ని కూడా తప్పంట. తన నేరాలు, ఘోరాలకు 11 సీట్లకే పరిమితం చేసిన ప్రజలది కూడా తప్పంట. జగన్, అవినాష్ చెప్పేదే నిజం అని ప్రజలు నమ్మాలంట. ప్రజల విజ్ఞత పట్ల జగన్కు ఎంత చులకన భావన ఉందో ఈ ధోరణి రుజువు చేస్తోంది. ఊరంత ఒకదారి అయితే ఉలిపికట్టుది మరోకదారి అన్న చందంగా జగన్ సైకో ముఠా తీరు కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందన్నారు. హత్యారాజకీయాలకు వ్యతిరేకంగా, శాంతియుత పులివెందుల కోసం, ఒంటరిగా ధైర్యంగా న్యాయపోరాటం చేస్తున్న డాక్టర్ సునీతకు మహిళా లోకం, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు అండగా నిలవాలి. నేరస్థుల్ని చట్టం ముందు నిలబెట్టాలి. రాష్ట్రంలో ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.




### ‘నాట్స్’ డల్లాస్ చాప్టర్ ఆధ్వర్యంలో

# ఫైనాన్స్ క్లాసులు

### ఈ నెల 28న సాన్వీ గుళ్లపల్లి ఆధ్వర్యంలో శిక్షణ

**డల్లాస్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) డల్లాస్ చాప్టర్ ఆధ్వర్యంలో చిన్నారులు, పెద్దల కోసం ప్రత్యేకంగా ‘ఫైనాన్స్ క్లాసులు’ నిర్వహించనున్నారు. ఆర్థిక అంశాలపై అవగాహన పెంచే లక్ష్యంతో సాన్వీ ఫైనాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు సాన్వీ గుళ్లపల్లి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరగనున్నాయి.

**కార్యక్రమ వివరాలు:**
తేదీ, సమయం: మార్చి 28 ఉదయం 11 గంటలకు (CST).
వేదిక: Pinnacle Surfaces, 201 Marina Vista Dr #200, Lewisville, TX 75056.

**ముఖ్య అతిథులు, నిర్వాహకులు:**
ఈ కార్యక్రమాన్ని నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి పర్యవేక్షిస్తున్నారు. వారితో పాటు నాట్స్ కార్యవర్గ సభ్యులు, డల్లాస్ చాప్టర్ ప్రతినిధులు కార్యక్రమ విజయానికి కృషి చేస్తున్నారు.

**నిర్వాహక బృందం సభ్యులు:**
**BOD, EC:** ఆది గెల్లి (సెక్రటరీ), విజయ్ శేఖర్ అన్నె (అడ్వైజరీ), ప్రేమ్ కాలిదిండి, అజయ్ గోవాడ, విజయ్ కొండ, రాజేంద్ర మడాల, రవికుమార్ తాండ్ర (జాయింట్ ట్రెజరర్), సత్య శ్రీరామనేని (ZVP SC Zone), భాను లంక (నేషనల్ కో–ఆర్డినేటర్, హెల్ప్‌లైన్), కిషోర్ నారె (నేషనల్ కో–ఆర్డినేటర్, మీడియా రిలేషన్స్).
**డల్లాస్ చాప్టర్ టీమ్:** స్వప్న కట్రగడ్డ (చాప్టర్ కో–ఆర్డినేటర్), శ్రవణ్ నిడిగంటి (జాయింట్ కో–ఆర్డినేటర్).

**రిజిస్ట్రేషన్, సహాయం:**
ఆసక్తి గల వారు natsworld.org/dallasfinanceclass వెబ్‌సైట్ ద్వారా లేదా పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు ‘నాట్స్’ హెల్ప్‌లైన్ నెంబర్లు +1-888-4-TELUGU లేదా +1-888-483-5848ను సంప్రదించవచ్చు.



# సింగపూర్‌లో తెలుగు వైభవం



### నాలుగు దేవాలయాల్లో సంప్రదాయబద్ధంగా ఉగాది వేడుకలు

సింగపూర్: సింగపూర్‌లోని తెలుగు వాసులు ఈ ఏడాది ఉగాది పండుగను సంప్రదాయానికి అనుగుణంగా ఆత్మీయంగా, వైభవంగా జరుపుకున్నారు. చాంగీ రామర్ దేవాలయం, సెంగ్‌కాంగ్ మురుగన్ దేవాలయం, యిషున్ మహా మారియమ్మన్ దేవాలయం, శ్రీశ్రీనివాస పెరుమాళ్ దేవాలయంల్లో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. టీమ్ శివప్రసాద్ సభ్యులు మొదటిసారిగా నాలుగు దేవాలయాల్లో ఒకేసారి ఉగాది వేడుకలు నిర్వహించడం విశేషం. భక్తులకు ఉగాది పచ్చడి, ప్రసాదం పంపిణీ చేశారు. భక్తి, ఆనందం, ఐక్యత, సంప్రదాయాల పట్ల గౌరవం మరోసారి ప్రతిఫలించింది. సమాజంలోని సభ్యులంతా ఒక కుటుంబంలా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలన్న ఆకాంక్ష వ్యక్తమైంది.













# ఆటపాటలతో వ్యక్తిత్వ వికాసం

### అట్లాంటాలో ‘జిటో’ ఆధ్వర్యంలో వినూత్న వర్క్‌షాప్

**అల్ఫారెట్టా:** జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జిటో) అట్లాంటా చాప్టర్ జార్జియాలోని అల్ఫారెట్టాలో నిర్వహించిన ‘గేమ్ షో, పర్సనాలిటీ డెవలప్‌మెంట్’ వర్క్‌షాప్ ఘనంగా ముగిసింది. విజ్ఞానాన్ని వినోదంతో జోడించి నిర్వహించిన ఈ కార్యక్రమంలో 45 మందికి పైగా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**నేర్చుకోవడం ఇక ఒక వేడుక**
ప్రముఖ ఫెసిలిటేటర్ మనీష్ ఎ. షా (EPYX) నేతృత్వంలో ఈ సెషన్ సాగింది. కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా ఆటల ద్వారా వ్యక్తిత్వవికాస పాఠాలను నేర్పించడం ఈ కార్యక్రమ ప్రత్యేకత. ఈ వినూత్న పద్ధతి ద్వారా పాల్గొన్న వారు ఈ కింది అంశాలపై అవగాహన పెంచుకున్నారు.
– తమ సొంత వ్యక్తిత్వ శైలులను గుర్తించడం.
– ఇతరుల ఆలోచనా విధానం, కమ్యూనికేషన్, నిర్ణయాలు తీసుకునే పద్ధతులను అర్థం చేసుకోవడం.
– వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితంలో ఉపయోగపడే ఆచరణాత్మక వ్యూహాలను తెలుసుకోవడం.

**నాయకత్వ భాగస్వామ్యం**
జిటో అట్లాంటా ప్రెసిడెంట్ వైరల్ షా, సెక్రటరీ అంకుర్ ధామి, ట్రెజరర్ అంకిత్ రాంపూరియాతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. సభ్యుల నిరంతర అభివృద్ధికి, వారి మధ్య అనుసంధానానికి చాప్టర్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.
అట్లాంటా చాప్టర్ ప్రెసిడెంట్ వైరల్ షా మాట్లాడుతూ... భవిష్యత్తులో నిర్వహించే నెలవారీ సమావేశాలను మరింత ప్రభావవంతంగా మారుస్తామని తెలిపారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఆహ్వానించడం ద్వారా సభ్యులకు మరింత విలువైన సమాచారాన్ని అందిస్తామని, తద్వారా కమ్యూనిటీలో బలమైన సంబంధాలను పెంపొందిస్తామని ఆయన వెల్లడించారు.
నేర్చుకోవడం, నెట్‌వర్కింగ్, వినోదం కలగలిసిన ఈ వర్క్‌షాప్ నిర్వహణపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కమ్యూనిటీని బలోపేతం చేయడానికి ‘జిటో’ అట్లాంటా చూపిన చొరవ అందరి ప్రశంసలు అందుకుంది.

### ఉత్సవాలకు సిద్ధమైన

# ఆల్బని తెలుగు సంఘం

**ఆల్బని:** అల్బని తెలుగు సంఘం ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర ‘ఉగాది’ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏడాది వేడుకలకు ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. ‘ఆర్ఆర్ఆర్’ చిత్రంలోని ‘నాటు నాటు’ పాటకు ఆస్కార్, గోల్డెన్ గ్లోబ్ అవార్డులను అందుకున్న ప్రముఖ గేయ రచయిత చంద్రబోస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు.

**కార్యక్రమ వివరాలు:**
తేదీ: ఏప్రిల్ 25 (శనివారం)
సమయం: ఉదయం 11:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు.
వేదిక: షెన్ హైస్కూల్ వెస్ట్ ఆడిటోరియం.
విశేషం: ఆస్కార్ విజేత చంద్రబోస్‌తో ముఖాముఖి, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

**నిర్వాహక బృందం:**
ప్రెసిడెంట్: కిషోర్ కుప్పిరెడ్డి, సెక్రటరీ: ప్రదీప్ ముచెర్ల (401–651–3267), జాయింట్ సెక్రటరీ: నరేష్ సామ (248–312–8102), ట్రెజరర్: కిషన్ జమ్ముల (908–938–9636), జాయింట్ ట్రెజరర్: రవి చిర్ర (585–743–8601)
**బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు:** శ్రీకాంత్ బొమ్మ (313–405–4752), మహేష్ అవధూత (425–638–9756)
**బోర్డ్ ఆఫ్ అడ్వైజర్స్:** తనోజ్ నుతక్కి (512–960–9161), వంశీ నీల (617–858–9407), సరిత పోల (412–228–9722), చైతన్య వేములపల్లి (703–488–8599), కరుణ దాసరి (610–710–9515), మనోహర్ గుడికందుల (267–875–9890)
**స్పాన్సర్స్:** ఈ కార్యక్రమానికి స్టేట్ ఫార్మ్, ఐ–లింక్ సొల్యూషన్స్ సహకారం అందిస్తున్నాయి.

# చక్కెర వినియోగం తగ్గించి ఆరోగ్యంగా జీవించండి!

## ఇన్‌ఫ్లూయెన్సర్ కోరిక మేరకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ




తన తండ్రి చక్కెర ఎక్కువగా తినేస్తున్నారంటూ ఓ ఇన్‌ఫ్లూయెన్సర్ చేసిన రీల్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తీపి తినొద్దని తన తండ్రికి చెప్పాలంటూ ఆ కంటెంట్ క్రియేటర్ ప్రధానమంత్రి నరేంద్రమోదీని కోరారు. ఈ వీడియోకు అనూహ్యంగా ప్రధాని స్పందించడమే గాక.. ఆ రీల్‌ను తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేశారు. యువరాజ్ దువా అనే కంటెంట్ క్రియేటర్ ఈ రీల్ చేశారు. ప్రధాని మోదీకి తన తండ్రి చాలా పెద్ద అభిమాని అని ఆయన తెలిపారు. "ఈ దేశంలో కొడుకులు తమ తండ్రుల మీదున్న ప్రేమను వ్యక్తపర్చలేరని చాలా మంది అంటుంటారు. కానీ, ప్రేమ విషయంలో ఆ తండ్రులకు స్నేహితులు మూడో స్థానంలో, కుటుంబం రెండో స్థానంలో, మోదీజీ తొలి స్థానంలో ఉన్నప్పుడు కొడుకులు ఎలా వ్యక్తపరుస్తారు? మా నాన్న కూడా అంతే. ప్రధానికి చాలా పెద్ద అభిమాని. మోదీజీ చెప్పే మాటలను తు.చ. తప్పకుండా పాటిస్తారు. అందుకే ప్రధానికి ఓ రిక్వెస్ట్ చేస్తున్నా. మోదీజీ చెబితే మా నాన్న చక్కెర వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేసుకుంటారని అనుకుంటున్నా" అని యువరాజ్ తన రీల్లో కోరారు. ఈ రీలు ప్రధాని మోదీ తన ఇన్‌స్టా స్టోరీస్లో షేర్ చేశారు. "యువరాజ్ అభ్యర్థన 'మేరకు.. అతడి తండ్రిని, మిగతా అందరినీ కోరుతున్నా.. చక్కెర వినియోగం తగ్గించండి. ఆరోగ్యంగా, ఆనందంగా ఉండండి" అని ప్రధాని రాసుకొచ్చారు. చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల అనేక రకాల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, ఒబెసిటీ ముప్పును ఎదుర్కోవాల్సి ఉంటుందని మోదీ తెలిపారు. ఇక, ఆరోగ్యకర జీవనశైలి కోసం యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని ప్రధాని సూచించారు. తన రీల్‌ను మోదీ షేర్ చేయడంతో యువరాజ్ ఆనందం వ్యక్తం చేశారు. "నా" వీడియో ప్రధాని వరకు చేరుతుందని ఊహించలేదు. చాలా ఆశ్చర్యంగా ఉంది? అని అన్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.



# పారదర్శక విచారణకు సోషల్ మీడియా గండం

## నిందితుల విడియోలు షేర్ చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం

మొబైల్ ఫోన్లలో చిత్రీకరించిన వీడియోలను ప్రజలు వెంటనే సోషల్ మీడియాలో షేర్ చేసే ధోరణిని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. అలాంటి చర్యలు పారదర్శక విచారణకు ముప్పుగా మారుతాయని ఆందోళన వ్యక్తంచేసింది. నిందితుల వీడియోలు, ఫొటోలను పోలీసులు సోషల్ మీడియాలో అప్లోడ్ చేసి, ప్రజల ఆలోచనలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో ఒక వ్యాజ్యం దాఖలైంది. ఒక కేసు విషయంలో పోలీసుల మీడియా బ్రీఫింగ్‌కు మార్గదర్శకాలు రూపొందించాలని అత్యున్నత న్యాయస్థానం ఇప్పటికే రాష్ట్రాలను ఆదేశించింది. అందులో సోషల్ మీడియాను కూడా చేర్చాలని పిటిషన్ కోరారు. ఈ పిల్పై జరిగిన విచారణలో భాగంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సంకెళ్లు వేసిన, తాళ్లతో బంధించిన, మోకాళ్లపై కూర్చోబెట్టిన నిందితుల ఫొటోలను పోలీసులు సోషల్ మీడియాలో షేర్ చేయడం ఆ వ్యక్తి గౌరవానికి భంగం కలిగించడమే అవుతుందని, అది ప్రజల ఆలోచనను ప్రభావితం చేస్తుందని పేర్కొంది. "నిబంధనల ద్వారా పోలీసులను నియంత్రించడానికి వీలు ఉంటుంది. కానీ సోషల్ మీడియా: ప్రజల సంగతేంటి..? వారిని నియంత్రించగలమా..?" అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై విస్తృత పరిశీలన అవసరం అని అభిప్రాయపడింది.

# దేశ రక్షణలో యువత భాగస్వామ్యం అనివార్యం

## అన్నింటా మరింత అప్రమత్తమ కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్




నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం యుద్ధం సరిహద్దులను దాటిందని.. ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలు కూడా జాతీయ భద్రతలో భాగమయ్యాయని అన్నారు. వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు అన్ని వేళలా దేశ రక్షణ కోసం సన్నద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న రాజానాథ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగానే సాయుధ దళాలకు అధునాతన, స్వదేశీ ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశ రక్షణలో యువత కూడా తమ వంతు పాత్ర పోషించాలని రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు.( ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగలిగేలా క్రమశిక్షణ, మానసిక దృఢత్వం పెంపొందించుకోవాలన్నారు. సైన్యం, పౌరులు బలంగా ఉన్నప్పుడే దేశం ముందడుగు వేస్తుందన్నారు.

### ఎన్‌సీసీలో ప్రవేశాల సామర్థ్యం పెంపు

దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ)లో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రజా, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### 'నారీ శక్తి'కి ఊతం

సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతుండడాన్ని చరిత్రాత్మకమైన ముందడుగు అని అభివర్ణించారు. ఈ నిర్ణయం దేశ నారీ శక్తి'ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. బాలికా క్యాడెట్లు తమ సామర్థ్యాలను నిరంతరం నిరూపించుకుంటున్నారని, వివిధ రంగాలలో భవిష్యత్ నాయకులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు.

# ప్రయాణికులకు శాపమయ్యే నిర్ణయాలు తీసుకోవద్దు

## కేంద్రానికి ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ విన్నపం

అన్ని విమానాల్లో కనీసం 60 శాతం సీట్లపై ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకుండా విమానయాన సంస్థలకు కేంద్రం ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. వీటిని దేశీయ విమానయాన సంస్థలు వ్యతిరేకించాయి. ఈ నిర్ణయంతో టికెట్ల ధరలను పెంచాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ మేరకు ఇండిగో, ఎయిరిండియా, స్పైస్ జెట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ కేంద్ర పౌరవిమానయాన శాఖకు లేఖ రాసింది. ఈ ఆదేశాలు తమ కీలక ఆదాయ మార్గానికి గండి కొట్టే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చర్యల వల్ల విమానయాన సంస్థలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని పేర్కొంది. తాము కోల్పోయిన ఆదాయాన్ని తిరిగి రాబట్టుకోవడానికి విమానయాన సంస్థలు ఛార్జీలు పెంచాల్సి వస్తుందని తెలిపింది. ప్రయాణికుల ప్రయోజనం కోసం తీసుకున్న నిర్ణయం చివరికి వారికే ప్రతికూలంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది.

# యుద్ధం వేళ.. భారత్‌పై మళ్లీ నీలాపనిందలు!

పశ్చిమాసియాలో యుద్ధ తీవ్రత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా.. భారత్ నుంచి సైనిక సాయం కోరినట్లు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. ఇవి పూర్తిగా నిరాధారమైన వార్తలంటూ కొట్టిపారేసింది. పశ్చిమ భారత్ నుంచి ఇరాన్‌పై దాడులు చేసేందుకు వీలుగా మిలిటరీ స్థావరాలను వినియోగించుకుంటామని అమెరికా అడిగినట్లు ఆ వార్తల సారాంశం. ఇందుకు సంబంధించి కొన్ని ఆంగ్ల మీడియాల్లోనూ కథనాలు రావడంతో విదేశాంగ శాఖ తమ ఫ్యాక్ట్చెక్‌లో స్పందించింది. "ఇలాంటి అసత్య వార్తలను నమ్మవద్దు. నిరాధారమైన, కల్పిత విషయాలపై జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరుతున్నాం" అంటూ పోస్ట్ చేసింది పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ గతంలోనూ భారత్‌పై పలుమార్లు అసత్య ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఇటీవల ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా 75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసింది. ఆ సమయంలోనూ భారత పోర్టులను అమెరికా ఉపయోగించుకుంటోందన్న వార్తలు వచ్చాయి. వాటిని విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అవన్నీ తప్పుడు వార్తలే అంటూ తేల్చిచెప్పింది.



# హర్మూజ్ సమీపంలో భారత చమురునౌక కెప్టెన్ మృతి



హర్మూజ్ జలసంధి సమీపంలో విధులు నిర్వహిస్తున్న ఓ భారతీయుడు మృతి చెందాడు. చమురుతో భారత్‌కు వస్తున్న వాణిజ్య నౌకకు కెప్టెన్‌గా ఉన్న అతడు.. గుండెపోటుతో మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అతడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చేందుకు సాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఝార్ఖండ్‌లోని రాంచీకి చెందిన రాకేశ్ రంజన్ (43) 'అవానా' చమురు నౌకకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆ నౌక భారత్‌కు బయలుదేరింది. అయితే, యుద్ధం నేపథ్యంలో ఇది హర్మూజ్‌కు 14 నాటికల్ మైళ్ల దూరంలో చిక్కుకుపోయింది. ఈక్రమంలో ఈనెల 18న రంజన్ ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. వైద్య సాయం అందించినప్పటికీ.. లాభం లేకుండా పోయింది. ఉద్రిక్తతల నేపథ్యంలో విమానంలో అతడిని తరలించేందుకు అనుమతులు లభించలేదు. ఈ క్రమంలో పడవలో దుబాయ్‌లోని పోర్ట్ రషీద్‌కు తరలించారు. అక్కడ రంజన్ ప్రాణాలు కోల్పోయాడు. గుండెపోటు కారణంగా రంజన్ మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే, పోస్టుమార్టం తర్వాతే మృతికి గల కచ్చితమైన కారణాలు తెలియనున్నాయి. ఇక, రంజన్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించాలని కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, రాంచీ ఎంపీ సంజయ్ సేట్లకు లేఖ రాసినట్లు మృతుడి సోదరుడు వెల్లడించారు. రంజన క్కు భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# వచ్చేవారం భీకర దాడులు!

## ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కట్జ్ కీలక వ్యాఖ్యలు



పశ్చిమాసియాలో యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై దాడుల తీవ్రత రానున్న వారం మరింత పెరగనుందని చెప్పారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన గంటల వ్యవధిలోనే కట్జ్ ఈమేరకు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "ఇరాన్‌పై దాడులు మరింత ముమ్మరం కానున్నాయి. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ భద్రతకు, అమెరికా ప్రయోజనాలకు పొంచివున్న ముప్పు తొలగిపోయే వరకు.. ఆ దేశ పాలనాయంత్రాంగం, కమాండర్లు, వ్యూహాత్మక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుంటాం. యుద్ధ లక్ష్యాలన్నీ సాధించే వరకు విశ్రమించేది లేదు" అని సైనిక అధికారులతో సమీక్ష సందర్భంగా కట్జ్ అన్నట్టు స్థానిక మీడియా పేర్కొంది. ఇరాన్ నుంచి అణుముప్పును తొలగించడం, దాని సైనిక సామర్థ్యాలను దెబ్బతీయడం, దేశ ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే తమ లక్ష్యాలని అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్న విషయం తెలిసిందే.

### ఇరాన్ దుస్సాహసానికి పాల్పడింది: బ్రిటన్

హిందూ మహాసముద్రంలోని డిగో గార్సియా ద్వీపంలో ఉన్న యూఎస్-యూకే సైనిక స్థావరం లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించడాన్ని బ్రిటన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడులను దుస్సాహసంగా పేర్కొంది. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు, హర్మూజ్ జలసంధిని మూసివేయడం వంటివి.. తమ ప్రయోజనాలకు, తమ మిత్రదేశాలకు ముప్పుగా బ్రిటన్ రక్షణశాఖ తెలిపింది.

ఇరాన్‌పై దాడుల్లో బ్రిటన్ ఇంతవరకు నేరుగా పాల్గొనలేదు. కానీ.. ఆ దేశంపై దాడుల కోసం అమెరికాకు తమ స్థావరాలను ఉపయోగించుకునేందుకు అనుమతించింది. హర్మూజ్ జలసంధిలో నౌకలపై ఇరాన్ దాడులను కట్టడి చేసేందుకు.. డిగో గార్సియా సహా ఇతర స్థావరాలను కూడా ఉపయోగించుకోవచ్చని శుక్రవారం తెలిపింది. బ్రిటన్ ఈ ప్రకటన చేయడానికి ముందే డిగో గార్సియా లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. ఈ ద్వీపం.. ఇరాన్‌నుంచి దాదాపు 4,000 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీనికి ఎంత సమీపానికి క్షిపణులు వచ్చాయనేది తెలియరాలేదు.



## ఇరాన్ అధ్యక్షుడికి భారత ప్రధాని ఫోన్

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నవేళ ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో ప్రధాని మోదీ ఫోన్ సంభాషించారు. ఈ సందర్భంగా రంజాన్, నౌరుజ్ (పర్షియన్ నూతన సంవత్సరం) శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన.. ఈ పర్వదినాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు, ప్రపంచ సరఫరా గొలుసుకు ఆటంకం కలిగించే కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ప్రధాని మోదీ ఖండించారు. నౌకాయానం స్వేచ్ఛగా కొనసాగాలని.. నౌకామార్గాలు తెరచి ఉంచడం, వాటిని సురక్షితంగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇరాన్‌లోని భారతీయుల రక్షణకు ఆ దేశం తీసుకుంటున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. యుద్ధం మొదలైన తర్వాత ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడటం ఇది రెండోసారి. మార్చి 12న ఓసారి ఫోన్‌లో సంభాషించిన ప్రధాని.. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. చర్చలు, దౌత్యమార్గాల్లోనే సంక్షోభాలను పరిష్కరించుకోవాలని ఇరాన్ అధ్యక్షుడికి సూచించారు. అనంతరం సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఖతార్, కువైట్, జోర్డాన్, మలేసియా, ఫ్రాన్స్ అధినేతలతో ఫోన్‌లో మాట్లాడిన మోదీ.. పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై చర్చించారు.

## నతాంజ్‌పై మళ్లీ దాడి

### అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనేనని ఖండించిన ఇరాన్



ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రంపై మరోసారి దాడులు జరిగినట్టు స్థానిక మీడియా వెల్లడించింది. అమెరికా-ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు చేశాయని తస్నిమ్ వార్తాసంస్థ తెలిపింది. అయితే, రేడియోధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల నివాసితులకు ఎలాంటి ప్రమాదం లేదని పేర్కొంది. ఈ దాడులను ఇరాన్ అణు ఇంధన సంస్థ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఇజ్రాయెల్ నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్‌ను లక్ష్యంగా చేసుకున్నాయని మండిపడింది. ఈ దాడులు అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది. తాము జరిపిన దాడులతో ఇరాన్‌కు భారీ నష్టం వాటిల్లిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించిన వేళ తాజా దాడులు జరగడం గమనార్హం. యుద్ధం ప్రారంభమైన మొదటి వారంలోనే నతాంజ్‌పై ఓసారి దాడి జరిగింది. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. శాటిలైట్ చిత్రాల ఆధారంగా.. అనేక భవనాలు దెబ్బతిన్నట్టు వెల్లడించింది. అయితే, రేడియేషన్ లీకేజీ ఉండకపోవచ్చని, అణు కేంద్రానికీ పెద్దగా నష్టంలేదని తెలిపింది. టెహ్రానుకు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ అణుశుద్ధి కేంద్రాన్ని గతేడాది సైతం అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకున్నాయి.

## ఇరాన్ చమురుపై ఆంక్షల ఎత్తివేత

### యుద్ధంవేళ అమెరికా నిర్ణయం

యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్టు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించడానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈమేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్ పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

ఇదిలావుంటే, ముడి చమురుపై ఆంక్షలు ఎత్తివేస్తున్నట్టు అమెరికా ప్రకటించడంతో.. ఆ చమురును భారత్ సహా ఆసియాలోని ఇతర రిఫైనరీలు కొనుగోలు చేసే యోచనలో ఉన్నట్టు కనిపిస్తోంది. వీటికి సంబంధించి ప్రభుత్వ ఆదేశాలు, చెల్లింపులు విషయంలో అమెరికా నుంచి స్పష్టత కోసం ఆయా సంస్థలు వేచి చూస్తున్నట్టు సమాచారం. ఇందుకు సంబంధించి అంతర్జాతీయ వార్తా సంస్థ ఓ కథనంలో పేర్కొంది. ఇరాన్‌కు చెందిన 170 మిలియన్ బ్యారెళ్ల చమురు ఇప్పటికే సముద్రమార్గంలో ఉండగా.. యుద్ధం కారణంగా నిలిచిపోయింది. వీటికి ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టిన అమెరికా.. మార్చి 20 లేదా అంతకుముందు నౌకల్లోకి లోడ్ చేసి ఏప్రిల్ 19నాటికి డిశ్చార్జ్ కావాల్సిన ముడి చమురుకు 30 రోజుల సడలింపు ఇస్తున్నట్టు పేర్కొంది.



## యుద్ధం ముగింపు ఆలోచన: ట్రంప్

పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారు చేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్,



సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నతస్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు.

### హర్మూజ్ బాధ్యత తీసుకోవాలి..

ఈసందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యతతీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు.

### భారత ఎల్పీజీ నౌకకు

## ఇరాన్ నేవీ మార్గనిర్దేశనం

అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో కీలక హర్మూజ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించింది. అయితే భారత్‌కు చెందిన ఎల్పీజీ నౌకకు ఇరాన్ నేవీ సహాయం చేసింది. హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లేందుకు మార్గనిర్దేశం చేసింది. గతవారం భారత్‌కు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్‌లోని ఒక సీనియర్ అధికారి ఈ విషయాన్ని తెలిపినట్లు బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. కాగా, గతవారం రెండు భారతీయ ఎల్పీజీ ట్యాంకర్లు కీలకమైన హర్మూజ్ జలసంధిని దాటి దేశానికి చేరుకున్నాయి. దీని కోసం ఇరాన్ అనుమతి పొందాయి. ఇరాన్‌తో భారత్ సంప్రదింపుల నేపథ్యంలో హర్మూజ్ జలసంధిలోని నిర్దేశిత మార్గంలో ఈ రెండు నౌకలు ప్రయాణించాయి.

ఈ సందర్భంగా ఇరాన్ నావికాదళం వాటికి మార్గనిర్దేశం చేసింది. మరోవైపు ఇరాన్ నేవీతో రేడియో ద్వారా సంప్రదింపులు జరిపినట్టు ఒక ఎల్పీజీ ట్యాంకర్ అధికారి చెప్పారని బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. నౌక జెండా, మూలం, గమ్యస్థానం, సిబ్బంది జాతీయతతో సహా వివరణాత్మక సమాచారాన్ని ఇరాన్ నేవీ సేకరించినట్టు పేర్కొంది. అయితే భారత ట్యాంకర్లలోని సిబ్బంది అంతా భారతీయులేనని నిర్ధారించుకున్న తర్వాత నిర్దేశిత మార్గంలో ఆ నౌక ప్రయాణించేందుకు ఇరాన్ నేవీ అనుమతించినట్టు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. కీలక హర్మూజ్ జలసంధిలో ఇరాన్ అమలు చేస్తున్న నియంత్రిత ప్రయాణ వ్యవస్థను ఇది సూచిస్తున్నట్లు ఆ కథనంలో పేర్కొంది.

# మహిళల టీ20 రువాండా క్రికెటర్ రికార్డ్

అంతర్జాతీయ మహిళల టీ20 క్రికెట్‌లో రువాండా క్రికెటర్ ఫ్యానీ ఉటగుషిమానిండే సరికొత్త రికార్డు సృష్టించింది. నైజీరియా ఇన్విటేషన్ల మహిళల అంతర్జాతీయ టీ20 టోర్నీలో భాగంగా రువాండా, ఘనా మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఫ్యానీ (65 బంతుల్లో 111) అద్భుతమైన సెంచరీ చేసింది. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అతిపిన్న వయసులో సెంచరీ చేసిన క్రికెటర్‌గా రికార్డ్ నెలకొల్పింది. 15 ఏళ్ల 223 రోజుల వయసులో ఈ రికార్డును తన పేరిట లిఖించుకుంది. అలానే మహిళల అంతర్జాతీయ టీ20 చరిత్రలో అరంగేట్రంలోనే సెంచరీ చేసిన తొలి క్రీడాకారిణిగా మరో రికార్డును కూడా ఫ్యానీ సొంతం చేసుకుంది. అతి పిన్న వయసులో సెంచరీ చేసిన రికార్డు గతంలో ఉగాండాకు చెందిన ప్రోస్కోవి యా అలకో పేరిట ఉంది. అలకో 2019లో మాలీపై 116 పరుగులు చేసింది. అప్పుడు ఆమె వయసు 16 ఏళ్ల 233 రోజులు. తాజాగా ఆ రికార్డును ఫ్యానీ బ్రేక్ చేసింది. ఇక 2005లో టౌంటన్‌లో ఇంగ్లండ్‌పై ఆసీస్ మాజీ క్రికెటర్ కారెన్ రోల్టన్ నెలకొల్పిన ఓ రికా ర్డునూ ఫ్యానీ అధిగమించింది. అరంగేట్ర మ్యాచ్‌లో కారెన్ 96 పరుగులతో అజేయంగా నిలిచింది. ఇప్పుడు సెంచరీతో ఫ్యానీ ఆ రికార్డును బద్దలు కొట్టింది. అలానే మహిళల అంతర్జాతీయ టీ20 అరంగేట్రం మ్యాచ్‌లోనే అత్యధిక స్కోరు నమోదు చేసిన బ్యాటర్‌గానూ ఫ్యానీ నిలిచింది. టీ20ఐ అరంగేట్రంలో నలుగురు పురుష క్రికెటర్లు శతకాలు సాధించినప్పటికీ, వారిలో ఎవరూ పూర్తి సభ్య దేశాలకు చెందిన వారు లేరు. అలానే పురుషుల క్రికెట్‌లో అంతర్జాతీయ టీ20 సెంచరీ రికార్డు అత్యంత పిన్న వయస్కుడైన ఫ్రాన్స్‌కు చెందిన గుస్తావ్ (18 ఏళ్ల 280 రోజులు) పేరిట ఉంది. అతడు స్విట్జర్లాండ్‌పై శతకం చేసి రికార్డు సృష్టించాడు. తాజాగా గుస్తావ్ రికార్డును కూడా ఫ్యానీ బ్రేక్ చేసి.. అంతర్జాతీయంగా తక్కువ వయసులోనే శతకం చేసిన క్రికెటర్‌గా అవతరించింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన రువాండా నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో ఘనా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి. కేవలం 88 పరుగులకే పరిమితమైంది. అద్భుత సెంచరీతో ఫ్యానీ కీలకపాత్ర వహించింది.

- అతి పిన్న వయసులో ఫాస్టెస్ట్ సెంచరీ
- 65 బంతుల్లో 111 పరుగులు



RWANDA CRICKET ASSOCIATION



## టాప్ 10 క్రికెట్ లీగ్‌లలో ఐపీఎల్‌కు మూడోస్థానం

లండన్: ఇటీవలి కాలంలో ఫ్రాంచైజీ క్రికెట్ లీగ్‌లకు ఆదరణ పెరిగింది. ముఖ్యంగా ఐపీఎల్‌కున్న పేరు ప్రతిష్ఠలు అంతా ఇంతా కావు. ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ లీగ్‌గా ఖ్యాతి గడించింది. అయితే క్రికెటర్లకు సంబం ధించిన హక్కులు, భద్రత, వివాదాల పరిష్కారం వంటి పలు అంశాల్లో మాత్రం వెనుకంజలోనే ఉంది. అందుకే ప్రపంచ క్రికెటర్ల సంఘం (డబ్ల్యూసీఏ) ప్రకటించిన టాప్-10 క్రికెట్ లీగ్‌ల ర్యాంకుల్లో ఐపీఎల్‌కు మూడో స్థానం మాత్రమే దక్కింది. వీరి జాబితా ప్రకారం ది హండ్రెడ్ (ఇంగ్లండ్), ఎస్ఏ టీ 20 (దక్షిణాఫ్రికా) టాప్-2లో ఉన్నాయి. ఇక బిగ్ బాష్, పాక్ క్రికెట్ లీగ్ 4, 5 స్థానాల్లో నిలిచాయి. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌కు పదో స్థానం దక్కింది. ఈ ర్యాంకుల ప్రక్రియలో మొత్తం 13 అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఐపీఎల్‌కు సంబంధించి లభించే భారీ పేమెంట్లు, అలాగే గత రెండేళ్లలో డబ్బు ఎగవేతలు ఏమీ లేకపోవడం ప్లస్ పాయింట్లుగా నిలిచాయి.

## మూడో టీ20లో న్యూజిలాండ్ విజయం

ఆక్లాండ్: తొలుత కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సఫారీలను స్వల్ప స్కోరుకే పరిమితం చేసి అనంతరం సులువుగా లక్ష్యాన్ని ఛేదించిన న్యూజిలాండ్ మూడో టీ20లో 8 వికెట్లతో గెలుపొందింది. తద్వారా ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యం సాధించింది. మ్యాచ్‌లోకొస్తే.. మొదట దక్షిణాఫ్రికా




20 ఓవర్లలో 9 వికెట్లకు 136 పరుగులు చేసింది. టెయిలెండర్ మొకెనా (26 నాటౌట్) టాప్ స్కోరర్. కివీస్ బౌలర్లలో శాంట్నర్, సియర్స్, జేమిసన్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక తీసింది ఒక్క వికెట్టే అయినా సూపర్ ప్రదర్శనతో బ్యాటర్లను కట్టడి చేసిన ఫెర్గూసన్ (4-0-9-1)కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఛేదనలో ఓపెనర్ టామ్ లాథమ్ (63 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీతో అదరగొట్టడంతో కివీస్ 16.2 ఓవర్లలో 137/2 స్కోరు చేసి అలవోకగా గెలిచింది. మరో ఓపెనర్ కాన్వే (39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

# ఐర్లాండ్ పర్యటనకు టీమిండియా

## షెడ్యూల్‌ను విడుదల చేసిన బీసీసీఐ

టీమిండియా జట్టుకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది. ఈ ఏడాది జూన్‌లో ఐర్లాండ్ పర్యటనకు భారత జట్టు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా ఆతిథ్య జట్టుతో రెండు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా తలపడనుంది. తాజాగా ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ శనివారం అధికారికంగా విడుదల చేసింది. ఈ రెండు మ్యాచ్‌లు జూన్ 26, 28వ తేదిల్లో బెల్‌ఫాస్ట్ వేదికగా జరగనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానున్నాయి. టీ20 ప్రపంచకప్ 2026 ఛాంపియన్స్‌గా నిలిచిన తర్వాత భారత్‌కు ఇదే తొలి టీ20 సిరీస్ కావడం గమనార్హం. వాస్తవానికి ఈ సిరీస్ టీమిండియా 'ఫ్యూచర్ టూర్ ప్రోగ్రామ్'లో లేదు. ఐపీఎల్-2026 సీజన్ ముగిసిన తర్వాత టీమిండియా స్వదేశంలో అఫ్ఘానిస్థాన్‌తో ఒక టెస్టు, మూడు వన్డేలు ఆడనుంది. జూన్ 6-20 మధ్య టీమిండియా- ఆఫ్ఘనిస్థాన్ మధ్య సిరీస్ జరుగుతుంది. ఆ తర్వాత ఐర్లాండ్ వెళ్లనుంది. అక్కడ రెండు టీ20 మ్యాచుల అనంతరం జూలైలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లేలా ముందుగా షెడ్యూల్ ఖరారైంది. గత ఎనిమిదేళ్లలో (2018, 2022, 2023) భారత్ మూడు సార్లు ఐర్లాండ్‌లో పర్యటించింది. అయితే దాదాపు 19 ఏళ్ల తర్వాత బెల్‌ఫాస్ట్ మైదానంలో భారత్ తిరిగి ఆడనుంది. ఈ గ్రౌండ్‌లో 2007లో చివరి సారిగా భారత్, ఐర్లాండ్‌తో తలపడింది.




## ఆ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు: కె.శ్రీకాంత్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభ మ్యాచ్‌లో భాగంగా మార్చి 28న డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. అయితే రజత్ పాటిదార్ సారథ్యంలోని ఆర్సీబీ జట్టుకు, ఈ సీజన్ ఆరంభానికి ముందే ఒక ఎదురుదెబ్బ తగిలింది. ప్రారంభంలోని కొన్ని మ్యాచ్‌ల్లో స్టార్ ఆస్ట్రేలియన్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ జట్టుకు దూరం కానున్నాడు. గత సంవత్సరం ఆర్సీబీ టైటిల్ విజయంలో ఈ రైట్ ఆర్మ్ పేసర్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. గత సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 22 వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఓపెనర్ కృష్ణమాచారి శ్రీకాంత్ హేజిల్‌వుడ్‌ను ప్రశంసించారు. అంతేకాక అతని లేకపోవడం ఆర్సీబీ జట్టుకు పెద్ద దెబ్బ అని అభివర్ణించారు. ఈ ఆసీస్ పేసర్‌కు ఏ ఆటగాడూ సరైన ప్రత్యామ్నాయం కాలేరని ఆయన అభిప్రాయపడ్డారు. రెండువారాల పాటు అందుబాటులో లేకుంటే.. అప్పటికే మూడు, నాలుగు మ్యాచ్‌లు పూర్తై ఉంటాయి. బెంగళూరు జట్టు బౌలింగ్ బలహీనపడుతుంది. ఒకవేళ అతని స్థానంలో ఎవరైనా వచ్చినా.. అతడి స్థాయికి రాలేరు. జాకబ్ డఫీ ఉన్నప్పటికీ అతడి వల్ల జట్టుకు పెద్ద లాభించేది ఏమి ఉండదు. ఇటీవల జరిగిన ప్రపంచ కప్‌లో అతను దారుణంగా దెబ్బతిన్నాడు అని శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్‌లోని ఒక వీడియోలో అన్నట్లు ఓ జాతీయ సంస్థ పేర్కొంది.

## ఫేక్ వీడియోలపై హైకోర్టుకు గౌతమ్ గంభీర్



న్యూఢిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) సహాయంతో డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించి, తన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగిస్తున్నారంటూ భారత క్రికెట్ జట్టు కోచ్ గౌతం గంభీర్ కోర్టును ఆశ్రయించాడు. ఆన్‌లైన్‌లో తన పేరు, ముఖం, గొంతును సైతం ఉపయోగించి నకిలీ వీడియోలు, అనధికారిక కంటెంట్ పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై 16 మందిని ప్రతివాదులుగా పేర్కొంటూ ఢిల్లీ హైకోర్టులో గంభీర్ పిటిషన్ దాఖలు చేశాడు. నకిలీ వీడియోలను తక్షణమే తొలగించేందుకు ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, రూ. 2.5 కోట్ల నష్టపరిహారం ఇప్పించాలని కోరాడు. తను ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేసినట్టు, సీనియర్ ఆటగాళ్లపై అసభ్యకరంగా మాట్లాడినట్టు సోషల్ మీడియాలో గంభీర్ ఫేక్ వీడియోలు చక్కర్లు కొడుతుండగా.. వీటికి లక్షల్లో వ్యూస్ ఉండడం గమనార్హం. సోషల్ మీడియా మొత్తం ఇప్పుడు ఏఐ వీడియోలు దర్శనమిస్తుండటం విశేషం.

చైతన్య రథం

# సినిమా

ఆదివారం 22 మార్చి 2026 X

# కొత్తగా ట్రైచేస్తున్న సందీప్‌కిషన్

యువ కథానాయకుడు సందీప్ కిషన్, శంబాల దర్శకుడు యుగంధర్ ముని కాంబోలో ప్రాజెక్టు ఒకటి రూపుదిద్దుకోనుంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందుతున్న చిత్రం హై-వోల్టేజ్ ఫాంటసీ అడ్వెంచర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుందట. "కొన్ని యుద్ధాలు ముగియవు.. కొంతమంది రాజులు మరణించరు" అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, చారిత్రక లేదా పురాణ సంబంధిత నేపథ్యమున్న ఎపిక్ సాగా అని స్పష్టమవుతోంది. రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్‌రెడ్డి సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మించనున్నారు. సందీప్ కిషన్ కెరీర్‌లో 33వ చిత్రంగా రాబోతున్న ప్రాజెక్ట్, ఆయన మునుపటి సినిమాలకంటే భిన్నమైన మేకోవర్‌లో ఉండబోతోందని సమాచారం. విజువల్ వండర్‌గా తీర్చిదిద్దనున్న చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు చిత్ర




బృందం సన్నద్ధమవుతోంది. వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సందీప్ కిషన్, ఈ ఎపిక్ సాగాతో పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను విస్తరించుకోనున్నారు.

# సినిమా పరిభాషనే మార్చేశాడు..



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 'ధురంధర్: ది రివెంజ్' సినిమా మార్మోగుతోంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన భారీ గూఢచారి యాక్షన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్నే సాధించిం ది. 'ధురంధర్'కు సీక్వెల్‌గా వచ్చిన చిత్రం, తొలిరోజే వంద కోట్ల నికర వసూళ్లతో రికార్డులను నెలకొల్పింది. హీరో రణవీర్‌సింగ్ ప్రతిభావంతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటే.. దర్శకుడు ఆదిత్యధర్ అద్భుతమైన టేకింగ్‌తో సినిమాను ఉన్నతస్థాయికి తీసుకెళ్లారు. యాక్షన్ సన్నివేశాలు, భావోద్వేగ క్షణాలు, కథలోని మలుపు లు అన్నీ కలిపి సినిమాను ప్రేక్షకులకు ఒక ప్రత్యేక అనుభూతిని ఇచ్చాయి. 'ధురంధర్: ది రివెంజ్'పై దర్శకుడు వర్మ వ్యాఖ్యలు సినీవర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. విడుదలకు ముందే 'ధురంధర్'పై ట్వీట్ చేస్తూ ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసించిన వర్మ , ఇప్పుడు సినిమా విడుదలైన తర్వాత మరింత స్పష్టంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "నేటితరం దర్శకుల్లో ఆదిత్య ధర్ ప్రత్యేకమైన శైలి కలిగిన దర్శకుడు. 'ధురంధర్' చూసిన తర్వాత ఇది నాకు మరింత స్పష్టమైంది" అని తెలిపారు. ఈ సినిమా సాధారణ వినోద చిత్రంగా కాకుండా,సినిమా భాషను మార్చేస్థాయి లో ఉందని పేర్కొన్నారు. ఇది కేవలం సినిమా కాదు, దాని వ్యాకరణాన్నే మార్చేసింది. ప్రేక్షకులు సినిమాను చూసే విధానాన్నీ ప్రభావితం చేసింది. భవిష్యత్తులో కొత్తతరం దర్శకులు ఈ చిత్రాన్ని ఒక ప్రమాణంగా తీసుకుని సినిమాలు చేస్తారు" అని వర్మ అన్నారు.

# త్రివిక్రమ్‌తో కలిసి ఆస్కార్ కొడతా

టాలీవుడ్ ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆస్కార్ అవార్డుపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. భారతీయ సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ 'స్లమ్‌డాగ్ మిలియనీర్' సినిమాతో ఆస్కార్ గెలిచి మనందరికీ ఒక మార్గాన్ని వేశారని, అదే బాటలో ప్రయాణించి రాజమౌళి మరియు కీరవాణి గారు 'ఆర్ఆర్ఆర్' సినిమాతో ఆస్కార్‌ను మన ముందుకు తెచ్చారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో తాను కూడా త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాతో ఆస్కార్ వేదికపై నిలబడతానని థమన్ ఆశాభావం వ్యక్తం చేశారు. త్రివిక్రమ్ ఆలోచనలు, ఆయన రాసే కథలకు ఆస్కార్‌స్థాయి సత్తా ఉందని, ఆయన దర్శకత్వంలో ఖచ్చితంగా ఒకరోజు ఆ ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకుంటామనే గట్టి నమ్మకాన్ని వెల్లడించారు. ముఖ్యంగా





త్రివిక్రమ్ దగ్గర అద్భుతమైన 'రామాయణం' స్క్రిప్ట్ ఉందని, అది వందేళ్ల వరకు గుర్తుండిపోయేలా ఉంటుందని థమన్ పేర్కొనడం విశేషం. అయితే ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. థమన్ కష్టపడే తత్వాన్ని కొందరు ప్రశంసిస్తుంటే, మరికొందరు మాత్రం ఆయనపై సెటైర్లు వేస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఏదేమైనా త్రివిక్రమ్‌ను ఒక యోగిలా భావించే థమన్, తన గురువుతో కలిసి ఆస్కార్ కల నెరవేర్చుకుంటారా? అనేది వేచి చూడాలి.

# క్లైమాక్స్ షూట్‌లో చరణ్ ప్రాజెక్టు



కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రామ్‌చరణ్ రస్టిక్‌లుక్‌లో కనిపిస్తుండగా, బ్యాక్‌గ్రౌండ్‌లో శ్రీరాముడి భారీ విగ్రహం, కాషాయజెండాలు ఉండటం.. సినిమాపై అంచనాలను పెంచేలా ఉంది. ముఖ్యంగా ఈ పోస్టర్ ద్వారా సినిమా నార్త్ అమెరికా బుకింగ్స్ గురించి కీలక అప్‌డేట్ ఇచ్చారు చిత్ర బృందం. శ్రీరామనవమి (మార్చి 26), రామ్ చరణ్ పుట్టినరోజు (మార్చి 27) సందర్భాన్ని పురస్కరించుకుని బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. మార్చి 26 మధ్యాహ్నం 01:30, మార్చి 27 అర్ధరాత్రి 12:00 సమయం నుండి ఓవర్సీస్ ప్రేక్షకులు తమ టికెట్లను రిజర్వ్ చేసుకోవచ్చు.

రామ్‌చరణ్, జాన్వీకపూర్ జోడీగా దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న మల్టీ స్పోర్ట్స్ చిత్రమే పెద్ది. మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా.. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకునే స్టేజిలో ఉందట. ప్రస్తుతం మేకర్స్ సాలిడ్ క్లైమాక్స్‌ను త్వరగా ముగించి.. మరికొన్ని రోజుల్లోనే పాటల చిత్రీకరణ మొదలు పెట్టనున్నట్టు తెలుస్తోంది. మిగిలిన రెండు పాటలను అన్‌టైంలో పూర్తి చేసి ఏప్రిల్ 30న సినిమాను గ్రాండ్‌గా ఆడియన్స్ ముందుకు తెచ్చే ప్రయత్నాల్లో ఉన్నారు. అలాగే -సినిమాకు సంబంధించి విడుదలైన ప్రత్యంగిరా సినిమాస్ ఈ చిత్రాన్ని నార్త్ అమెరికాలో గ్రాండ్‌గా విడుదల చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం ఏప్రిల్ 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. పోస్టర్‌లో చరణ్ పట్టుకున్న కత్తి, ఆయన బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే పవర్‌ఫుల్ స్పోర్ట్స్ డ్రామా లేదా మాస్ ఎంటర్టైనర్‌ను బుచ్చిబాబు సిద్ధం చేసినట్టే అనిపిస్తోంది. 'గేమ్ ఛేంజర్' తర్వాత వస్తున్న చరణ్ సినిమా కావడంతో గ్లోబల్‌స్థాయిలో 'పెద్ది' మేనియా ఇప్పుడే మొదలైందని చెప్పాలి.

# 'దే తడి' గ్లింప్స్ 24న..?

నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ తమ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ద్వారా 'రౌడీబాయ్స్' ఫేమ్ ఆశిష్‌తో ఒక సరికొత్త ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. కొత్త దర్శకుడు ఆదిత్యరావు గంగాసాని తెరకెక్కిస్తున్న చిత్రం హైదరాబాద్ సంస్కృతిని, ఇక్కడి మట్టి వాసనను ప్రతిబింబించేలా ఉండబోతోంది. ఇప్పటికే ఆశిష్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి 'ఫస్ట్ గ్లింప్స్' అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. ఈనెల మార్చి 24న గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్టు చెబుతూ పోస్టర్‌ను వదిలారు. నలుపు, ఎరుపు కలయికతో ఇంటెన్సివ్‌గా ఉన్న పోస్టర్‌లో,హీరో నిప్పులతో ఫీట్లుచేస్తూ కనిపిస్తున్నాడు. ముఖం కనిపించకుండా వెనుకనుండి చూపిస్తున్న ఈ స్టిల్ సినిమాలోని మాస్ యాక్షన్‌ను సూచిస్తోంది. ఈ చిత్రానికి 'దే తడి' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఇందులో ఆశిష్ పక్కా హైదరాబాదీ స్లాంగ్ లో మాట్లాడుతూ, పూర్తి మాస్ మేకోవర్‌లో కనిపించ నున్నారు. భారతీయ సినిమాలో అరుదుగా కనిపించే కొన్ని సామాజిక అంశాలను,హై-ఎనర్జీ ఎమోషన్స్‌తో కథలో చూపించబోతున్నా రట.జునైద్‌కుమార్ సంగీ తం అందిస్తుండగా,ప్రసన్నకుమార్ బెజవాడ స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తూ క్రియేటివ్ హెడ్‌గా వ్యవహరిస్తు న్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ దశలో ఉంది.






# ఆ పాట ఉన్నట్టా.. లేనట్టా?

రవితేజ లేటెస్ట్ సినిమా భర్త మహాశయులకు విజ్ఞప్తి తర్వాత చేస్తున్న సినిమానే "ఇరుముడి". దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్టు అనౌన్స్‌మెంట్‌తోనే మంచి బజ్‌ని అందుకుంది. ఇక సినిమా అనౌన్స్‌మెంట్ వచ్చిన తర్వాతే ఓ సూపర్ హిట్ సాంగ్ రీమిక్స్ చేస్తున్నట్టు కొన్ని రూమర్స్ వచ్చాయి. అయ్యప్ప స్వామిపై సాగే బంగారు పల్లకి అనే సాంగ్ మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఫేమస్. అయితే ఈ సాంగ్ ఉంది అనే టాక్‌పై సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ ప్రస్తుతం అయితే ప్లానింగ్ లేదని తెలిపారు. అయితే తనకి చాలా రిక్వెస్ట్‌లు వచ్చాయని.. కానీ అంతిమంగా నిర్మాతలు టేక్‌మీదే సాంగ్ ఉంటుందా లేదా అనేది ఆధారపడి ఉంటుందని అసలు విషయం రివీల్ చేసాడు. సో ఈ ఫేమస్ సాంగ్‌పై కొంచెం హోప్స్ పెట్టుకోవచ్చు.